ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

శుక్రవారం 06-03-2026 పేజీలు : 16



రాజ్య సభ అధ్యక్షులుగా 3వ సెట్ నామినేషన్ దాఖలు చేసిన వేం నరేందర్‌రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీ, హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్‌గౌడ్, మంత్రులు, ఎంఎల్ఎలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు తదితరులు

# మల్లికార్జున్ ఖర్గేకి స్వాగతం

## ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

అలంపూర్ మార్చి 5 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కుమారుడైన మల్లు సూర్య విక్రమాదిత్య వివాహానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనముల రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి తో కలిసి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ వివాహ కార్యక్రమానికి హాజరయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.





## రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుమార్తె రిసెప్షన్ కు హాజరైన వైయస్ జగన్

జిల్లా నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు, అభిమానులు ప్రొద్దుటూరు, మార్చి 5 (విజన్ ఆంధ్ర) ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కుమార్తె కృష్ణ కావ్య , వినీత్ రెడ్డి ల. రిసెప్షన్ కార్యక్రమం ప్రొద్దుటూరు పట్టణంలో బుధవారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొని వధూవరులను దీవించి అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించారు ఈ యొక్క వివాహ రిసెప్షన్ కు జిల్లా నలుమూలల నుండి వైసీపీ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు..

జిల్లాలో 99 రోజులపాటు నిర్వహించే ఆరోగ్య సేవలు

బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ..!

13 పేజీలో...

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

16 పేజీలో...



## కేసుల విచారణలో ఫోరెన్సిక్ నివేదికలు కీలకం

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఏ. నాగరాజ్



13 పేజీలో...

## విద్యార్థుల విద్యాభివృద్ధికి జేకేఎమ్మార్ ఫౌండేషన్ సహాయం




6 పేజీలో...

## ఎక్సైజ్ సర్కార్ ఖజానాకు రూ. 7,39,860 లక్షలు..



సూర్యాపేట మార్చి 05:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసుల్లో సీజ్ చేయబడిన 24 వాహనాల వేలం బుధవారం నిర్వహించబడింది. ఉదయం 11 గంటలకు ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మణ్ నాయక్ పర్యవేక్షణలో, డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ స్టీవెన్ సన్ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ చేపట్టారు. ముందుగా ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కనీస ధర రూ. 4,06,980 కాగా, పోటీ పద్ధతిలో నిర్వహించిన వేలంలో వాహనాలు మొత్తం రూ. 7,39,860లకు అమ్ముడయ్యాయి. దీంతో అంచనా ధరతో పోల్చితే సుమారు 82 శాతం అధికంగా ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## విద్యార్థులకు ప్రాథమిక చదవు నైపుణ్యాలు తప్పనిసరిగా నేర్పించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



మెట్‌పల్లి డివిజన్ రిపోర్టర్, మార్చి 05 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. 9వ తరగతి విద్యార్థి సరిగా చదవలేకపోవడంపై ప్రధానోపాధ్యాయురాలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 రోజులలోగా మరోసారి పాఠశాల సందర్శించేలోపు ప్రతి విద్యార్థికి కనీసం చదవడం రావాలని, లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు మరింత బాధ్యతతో పనిచేసి బోధనలో నాణ్యతను పెంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఎస్సీ వెల్ఫేర్ రాజ్ కుమార్, విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, తహశీల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల "కరపత్రం" ఆవిష్కరణ



మెట్ పల్లి డివిజన్ రిపోర్టర్, మార్చి 05 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు అధికంగా చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య మాట్లాడుతూ విద్యార్థులు అధిక సంఖ్యలో అడ్మిషన్లు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల అభివృద్ధి కోసం సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అకాడమిక్ కో-ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ మనోజ్ కుమార్, లెక్చరర్లు అంజయ్య, శ్రీకాంత్, సత్య శోధన్, బోధనేతర సిబ్బంది లక్ష్మినారాయణ, బాబు, లక్ష్మి పాల్గొన్నారు.

## కోలూర్ గ్రామంలో ఏళ్లనాటి చేతి పంపునకు మోక్షం

తానూర్,మార్చి 06(విజన్ ఆంధ్ర): మండలంలోని కోలూర్ గ్రామ బస్టాండ్ సమీపంలో గల ఎన్నాళ్ళ నుండో నెలకొన్న మంచినీటి సమస్యకు నూతన పాలకవర్గం పరిష్కారం చూపింది, గత కొన్ని సంవత్సరాలుగా మూతపడి నిరుపయోగంగా ఉన్న చేతి పంపును నూతన సర్పంచ్ బోడ్కే మాధవరావు ప్రత్యేక చొరవతో మరమ్మతు చేయించారు, దీంతో గ్రామస్థుల తాగునీటి కష్టాలు తీరాయి, ప్రజల దాహం తీర్చిన ప్రజాప్రతినిధులపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరావు పటేల్, కార్యదర్శి తిరుపతి రెడ్డి, కారో బారి నర్సారెడ్డి, పోతన్న, తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



గంభీరావుపేట మార్చి 5 (విజన్ ఆంధ్ర) గంభీరావుపేట మండల కేంద్రంలో నీ షాదీఖానాలో గురువారం రోజున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులనుతహసిల్దార్ మారుతి రెడ్డి, ఏం సి చైర్మన్ కొమిరిశెట్టి విజయ ఆధ్వర్యంలో ప్రారంభించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో వెంకటేశ్వర్లు హాజరై వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి 45, కళ్యాణ లక్ష్మి ఒకటి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ముందుగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు. చెక్కులు పంపిణీ కార్యక్రమం ఈ ప్రభుత్వం 2023 నుంచి ఇప్పటివరకు గంభీరావుపేట మండలంలో 389 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్అప్లికేషన్లు స్వీకరించడం జరిగిందని, ఇప్పటివరకు 286 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, మిగతా 103, చెక్కులు మంజూరు కోసం కార్యాలయంలో ఉన్నాయని వాటిని కూడా ఈ నెలాఖరు వరకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు పెళ్లి చేయడానికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మరియు ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా మంజూరు చేస్తుందని అన్నారు. మరి ప్రభుత్వం చేస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో ఇది చాలా చాలా ప్రధానమైనటువంటిది, చాలా ముఖ్యమైనటువంటి కార్యక్రమం ఈ రెండు కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని, ఇంకా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తో పటు అనేక సంక్షేమ పథకాలు ఎల్లప్పుడుఅమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఆర్ ఐ సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు,సర్పంచులు మల్లు గారి పద్మ, మద్దుల రాజిరెడ్డి, ప్రశాంత్ ,దుంపల చంద్రశేఖర్ రెడ్డి, ఎర్రం లతిక, భూక్య పద్మ, పిట్ల ఎల్లయ్య, చేకోటి మహేష్ యాదవ్, రాజబోయిన అర్చన, తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోటిలింగం, తో పాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసుల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తున్న సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 3 (విజన్ ఆంధ్ర) : ఆదివాసుల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు వేస్తున్న సారపాక సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ అడుగడుగునా ఆంక్షలతో ఆదివాసి గిరిజన ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటున్న అటవీ అధికారుల పనితీరును జిల్లా కలెక్టర్ కు వివరించిన సారపాక సర్పంచ్ గిరిజన ప్రజల కష్టాలకు చలించిపోయి.. నేనున్నానంటూ గిరిజన ఆదివాసీలకోసం తానే స్వయంగా ప్రజాదర్బార్ కు కదిలిన సర్పంచ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని, మోతెపట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెండు గిరిజన గ్రామాలైన శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ, చింతకుంట ఆదివాసి గిరిజన ప్రజల కష్టాలను తీర్చేందుకు ప్రజాదర్బార్లో వినతి పత్రాన్ని అందజేసిన సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్.

గత 35 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ ఆ రెండు గ్రామాల్లో జీవనం సాగిస్తున్న సుమారు 400 మంది గిరిజన ఆదివాసి కోయ జాతుల ప్రజలకు కనీస మౌలిక వసతులైన ప్రాథమిక పాఠశాల, ప్రైమరీ హెల్త్ సెంటర్, కరెంటు, మంచినీటి వసతికై మిషన్ భగీరథ పైపులైను, గ్రావెల్ రోడ్డు, ప్రతి ఇంటికి బాత్రూంలు, ఏర్పాటు చేయాలంటూ ప్రజాదర్బార్ కు వినతి పత్రాలు అందజేసిన రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలు. ఆది వాసి గిరిజన ప్రజల తరపున ప్రజా దర్బార్ కు వెళ్లిన సారపాక మేయర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శివరాం కిషోర్ నాయక్ అక్కడి సమస్యలను జిల్లా కలెక్టర్కు వివరించి మా గ్రామ పంచాయతీ తరపున అభివృద్ధి చేద్దామని మేము ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. స్థానిక ఫారెస్ట్ అధికారులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని తెలియజేశారు. గత 30 సంవత్సరాల నుంచి సరైన రోడ్డు సదుపాయం లేక గర్భిణీ స్త్రీలు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు ఉన్నాయని కలెక్టర్కు వివరించారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజన పిల్లలు చదువు బాట పట్టాలంటే ప్రాథమిక పాఠశాల తప్పనిసరి అని అలాగే కనీస వైద్య సదుపాయాన్ని అందించే విధంగా ఆ రెండు గ్రామాలకు ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, చీకట్లో జీవనం సాగిస్తున్న వారి గ్రామాలకు కరెంటు సదుపాయం కల్పించాలని మరియు రెండు గ్రామాలను అనుసంధానం చేసే విధంగా సుమారు 650 మీటర్లు ఉన్న గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించే విధంగా స్థానిక అటవీ శాఖ అధికారుల ఆంక్షలు తొలగించి పర్మిషన్ జారీ చేయాలని కోరిన సారపాక మేజర్ సర్పంచ్ కిషోర్ శివరాం నాయక్.

స్పందించిన కలెక్టర్ లు అందుతాయని ఆ రెండు గ్రామాల గిరిజన ఆదివాసీలకు తెలియజేశారు అలాగే ఆ రెండు గ్రామాల ప్రజల అభివృద్ధి విపెట్టవద్దనిటి ఆంక్షలు పెట్టవద్దని అటవీ అధికారులకు తెలియజేశారు.. అలాగే కొత్తగా అడవులు నరికి పోడు చేయవద్దని ఆ గ్రామ ప్రజలకు మరియు ఇప్పటికే చేసుకుంటున్న పోడు ఆక్రమించుకోవద్దని అటవీ అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేసినట్లు మీడియాకు తెలిపిన గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ శివరాం నాయక్.. సందర్భంగా సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన చింతకుంట మరియు శ్రీరాంపురం పాయం ఎస్టి కాలనీ గిరిజన ఆదివాసీలు

### రాజుపేట గ్రామంలో బోరు మోటర్ ప్రారంభం

## -ప్రజలకు దాహార్తి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### -బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు



గంభీరావుపేట మార్చి 5 (విజన్ ఆంధ్ర):గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో మంచినీటి సమస్య తీర్చేందుకు జెడ్పీ నిధులతో సింగిల్ ఫేజు బోరు మోటర్ పంప్ సెట్ ను గురువారం రోజున రాజుపేట గ్రామ సర్పంచ్, అంకిత శిరీష నరేష్, లతో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు ప్రారంభించారు, ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, గ్రామంలోని నీటి ఎద్దడిని తాగునీటి సమస్యను తీర్చాలని సింగల్ ఫేస్ పంప్ సెట్ ను మంజూరు చేయాలని రాజుపేట గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఎంపీటీసీ నిధులతో ఈ బోరు మోటర్ పంప్ సెట్ ను మంజూరు చేయడం జరిగిందని పర్శ హన్మాండ్లు తెలిపారు, తాగునీటి సమస్య తీర్చేందుకు మంజూరు చేసి ప్రారంభించిన పర్శ స్నేహలత హన్మాండ్లు కు మహిళలు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండి రాజశేఖర్,ఏఎంసీ డైరెక్టర్ అల్లే రాజం, వార్డు సభ్యులు దిడ్డి నవీన్, అల్లే సత్యం, ముడికే సురేష్ కాంగ్రెస్ నాయకులు దిద్ది నవీన్,అల్లేరాజయ్య,రాజు ,ముడికే బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బొంద్రట్ స్కూల్ కాంపౌండ్ వాల్‌కు 12 లక్షలతో భూమి పూజ

తానూర్, మార్చి 05(విజన్ ఆంధ్ర): ?ముధోల్ ఎమ్మెల్యే రామారావు పాటిల్ పవార్ గారి సహకారంతో మంజూరైన రూ,12 లక్షల నిధులతో బొంద్రేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్ పాటిల్ సిందే, ఉప సర్పంచ్ బత్తె శివప్రసాద్, వార్డు సభ్యులు, , సెక్రెటరీ,ప్రధానోపాధ్యాయులు, ఏఈ శంకర్, నాయకులు నాగేందర్ పటేల్, గ్రామస్తులు పాల్గొని పనులను ప్రారంభించారు, ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పరిశీలన



మెట్‌పల్లి/ ఇబ్రహీంపట్నం, మార్చి 05 ( విజన్ ఆంధ్ర ) : 2027 సంవత్సరంలో జరగబోవు గోదావరి పుష్కరాల నేపథ్యంలో గురువారం మెట్ పల్లి డిఎస్పి ఎ.రాములు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమటి కొండాపూర్, ఎర్దండి, మూలరాంపూర్, బర్ధిపూర్, వేములకుర్తి గ్రామాల్లో గల గోదావరి పుష్కర ఘాట్లను సందర్శించి, పరిశీలించారు. డిఎస్పి తో పాటు ఇబ్రహీంపట్నం తహశీల్దార్ వరప్రసాద్, ఎస్సై జి.నవీన్ కుమార్, తదితరులు ఉన్నారు.

## 55వ జాతీయ భద్రతా దినోత్సవం...

**-ఎన్‌టీపీసీ రామగుండం,తెలంగాణలో**

**జీరో ఇన్సిడెంట్ లక్ష్యంతో భద్రతా అవగాహన.**

**-భద్రతా జెండా ఆవిష్కరించిన హెచ్‌ఓపీ చందన్ కుమార్ సమంత.**

రామగుండం మార్చి-05(విజన్ ఆంధ్ర) : ఎన్‌టీపీసీ రామగుండం, తెలంగాణ యూనిట్లలో గురువారం 55వ జాతీయ భద్రతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, అనుబంధ సిబ్బంది, సీఐఎస్ఎఫ్ సిబ్బంది, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని కార్యాలయ భద్రత పట్ల తమ కట్టుబాటును వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత (ఈడీ--ఆర్‌డటి), జనరల్ మేనేజర్లు, సీఐఎస్ఎఫ్ అధికారులు, విభాగాధిపతులు, ఉద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో హెచ్‌ఓపీ చందన్ కుమార్ సమంత భద్రతా జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.... ఈ ఏడాది భద్రతను మరింత మెరుగుపరచేందుకు ప్రజలను భాగస్వామ్యంగా చేయడం, అవగాహన కల్పించడం, శక్తివంతం చేయడానికి అనుగుణంగా ప్రతి ఉద్యోగి భద్రతా నియమాలను పాటిస్తూ జీరో ఇన్సిడెంట్ లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ జీఎం (ఓఎం) ముకుల్ రాయ్, రామగుండం జీఎం (ఓఎం)మనీష్ అగర్వాల్, తెలంగాణ ఏజీఎం (ఆపరేషన్) కె. లింగయ్య ఉద్యోగులు, కార్మికులతో భద్రతా ప్రతిజ్ఞను చదివించారు. కార్యక్రమంలో ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు.



# గూడెం మహిళలకు నారీ కీర్తి అవార్డులు



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన అన్నపూర్ణ ఫౌండేషన్ సభ్యులు నారీ కీర్తి అవార్డులు అందుకున్నారు. తెలంగాణ భాషా సంస్కృతి సౌజన్యంతో విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.సమాజంలో మహిళల సాధికారతకు, సేవా కార్యక్రమాలకు చేస్తున్న కృషిని గుర్తిస్తూ గూడెం గ్రామానికి చెందిన కుర్ర సావిత్రి, బొప్ప విజయలక్ష్మి, మద్దివేని స్వరూప, పిల్లలమర్రి విజయ, బొప్ప పద్మలతలకు "నారీ కీర్తి అవార్డు"లను అందజేశారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న వారిని మాజీ సర్పంచ్ కొమ్ము పద్మబాలయ్య శాలువాతో సత్కరించి అభినందించారు.మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సాహిత్యవేత్తలు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు మరియు మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాన్షిరాం జయంతి సభను విజయవంతం చేద్దాం

**-నాగర్‌కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కళ్యాణ్ పిలుపు**



కొల్లాపూర్ మార్చి 5 : (విజన్ ఆంధ్ర) : బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం 92వ జయంతి సభను విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా బీఎస్పీ ఇన్‌చార్జి కళ్యాణ్ పిలుపునిచ్చారు. కొల్లాపూర్ పట్టణంలోని ముదిరాజ్ సంఘం కార్యాలయంలో గురువారం బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య అధ్యక్షత వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళ్యాణ్ మాట్లాడుతూ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు కాన్షిరాం గారి 92వ జయంతి సభను బడంగ్‌పేట్ మున్సిపాలిటీ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.
మహనీయులు జ్యోతిరావు పూలే , డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ , కాన్షిరాం గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు కృషి చేయాలని సూచించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో గ్రామస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసి బహుజన్ సమాజ్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులకు పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో బీఎస్పీ కొల్లాపూర్ అసెంబ్లీ ఇన్‌చార్జి మునిస్వామి, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అంజి, అసెంబ్లీ కోశాధికారి ప్రశాంత్, పెద్దకొత్తపల్లి మండల కన్వీనర్ పారిజాతం రామకృష్ణ, కొల్లాపూర్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బదనకల్‌లో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో లచ్చాలు గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎంపీడీవోతో పాటు గ్రామ సర్పంచ్ చిగురు నరేష్,ఉపసర్పంచ్ సుమన్, వార్డ్ మెంబర్లు తుపాకుల శ్రీను, పద్మ గౌడ్, శరత్, గ్రామ కార్యదర్శి నవ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో కొనసాగుతున్న గృహ నిర్మాణ పనులను వారు ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పనుల పురోగతిని తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులు త్వరలోనే తమ ఇళ్లలోకి చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు కూడా నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు.

## వాహన డ్రైవర్లకు ఉచిత కంటి, వినికిడి పరీక్షలు...



బోధన్, మార్చి05 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఆర్టీసీ, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి, వినికిడి పరీక్షలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్--అలైవ్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు బోధన్ పోలీస్ స్టేషన్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ సహకారంతో అంబులెన్స్, ఆర్టీసీ, స్కూల్ బస్సు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా కంటి, చెవి వైద్య పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణురాలు డా. బెనిట జాన్, ఆడియాలజిస్ట్ డా. బిపిన్ 123మంది డ్రైవర్లకు పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్లు రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి కంటి చూపు, వినికిడి సరిగా ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎస్ఐలు, సిబ్బంది, లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు బసవేశ్వర్ రావు, క్లబ్ ప్రతినిధి వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను సన్మానించిన విజన్ ఆంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వీరన్న



గద్వాల మార్చి 5 ( విజన్ ఆంధ్ర) :జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ లో నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు,విజన్ ఆంధ్ర జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తెలుగు వీరన్న ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులు జాన్, వరప్రసాద్, రాముడు, రవికుమార్, అమర్, తులసిరాం, సతీష్, వీరేశ్ లు జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కళాకారుడు బబ్బూరి చంద్రమౌళి అకాల మరణం

## చేబర్తి గ్రామంలో విషాద ఛాయలు

మర్కుక్, మార్చి 5 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు బాగోతాల గురువు బబ్బూరి చంద్రమౌళి (56) అకాల మరణం స్థానిక కళారంగానికి తీరని లోటుగా మారింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఆయన మరణవార్త తెలిసి గ్రామస్తులు, కళాకారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. బబ్బూరి చంద్రమౌళి చిన్ననాటి నుంచే జానపద, పౌరాణిక కళారూపాలపై ఆసక్తి పెంచుకొని బాగోతాలలో గురువుగా ప్రత్యేక గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఎల్లమ్మ ఆటలో పరశురాముని వేషధారణలో ఆయన చేసిన ప్రదర్శనలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకునేవి. ఆయన వేషధారణ, సంభాషణ తీరు, భావప్రకటనలో ప్రత్యేకత ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో మంచి పేరుప్రఖ్యాతలు సంపాదించారు.



అలాగే సమ్మక్క--సారక్క భాగవతం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి భాగవతం వంటి పౌరాణిక ప్రదర్శనల్లో గురువుగా వ్యవహరిస్తూ అనేకమంది యువ కళాకారులకు శిక్షణ ఇచ్చారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయ కళలను పరిరక్షించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. చేబర్తి గ్రామంలో బాగోతాలంటేనే బబ్బూరి చంద్రమౌళి అనే ముద్ర ఏర్పడేలా ఆయన సేవలు అందించారు. చంద్రమౌళి మృతి పట్ల గ్రామ పౌరాణిక కళాకారులు, గ్రామ పెద్దలు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కళాసేవలు చిరస్మరణీయమని, గ్రామీణ జానపద కళారూపాల అభివృద్ధికి ఆయన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

# ఆర్ఎఫ్‌సీఎల్ సీఈవోగా సంజీవ్ గులాటి బాధ్యతలు స్వీకారం

**=మార్చి 3 నుంచి అధికారికంగా బాధ్యతలు చేపట్టిన గులాటి**

**=ఎన్ఎఫ్ఎల్‌లో 35 ఏళ్ల విశిష్ట అనుభవం**

రామగుండం మార్చి-05(విజన్ ఆంధ్ర) రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్ సిఎల్) సంస్థకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా సంజీవ్ గులాటి మార్చి 3, 2026 నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఎరువుల రంగంలో దాదాపు 35 సంవత్సరాల విశిష్ట అనుభవం కలిగిన ఆయన ఇంతకుముందు నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్)లో కీలక బాధ్యతలు నిర్వహించారు.



మెకానికల్ ఇంజినీరింగ్‌లో నైపుణ్యం కలిగిన సంజీవ్ గులాటి ప్లాంట్ మెయింటెనెన్స్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ తదితర విభాగాల్లో విశేష అనుభవాన్ని సంపాదించారు. ఆయన నాయకత్వంలో ఆర్ఎఫ్ సిఎల్ సంస్థ ఆపరేషనల్ ఎక్సలెన్స్, సాంకేతిక ఆవిష్కరణల దిశగా మరింత ముందడుగు వేస్తుందని సంస్థ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# అఖండ హరి నామ సప్తలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్



విజన్ ఆంధ్ర -- సిర్గాపూర్, మార్చి 5 :నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న అఖండ హరినామ సప్త పూజా కార్యక్రమంలో నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ శెట్కార్ పాల్గొని పూజా కార్యక్రమాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో ఈ అఖండ హరినామ సప్తను నిర్వహిస్తున్న గ్రామస్తులను అభినందించారు. గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, రైతులకు మంచి పంటలు పండాలని దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హన్మంత్, శివాజీ పటేల్, బాలారెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉట్నూర్ ఎఎస్పీగా రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కు పూల మొక్క అందజేసి బాధితులను స్వీకరించిన నూతన ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే**

ఉట్నూర్ : ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారిగా ఎఎస్పి రుత్విక్ సాయి కొట్టే ఐపిఎస్ ను నియమిస్తూ రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి గారు ఉత్తర్వులను జారీ చేయడంతో, ఈరోజు ఉదయం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్క అందజేసి ఉట్నూర్ నూతన ఎఎస్పీగా బాధ్యతలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు ఉట్నూర్ సబ్ డివిజనల్ పై పూర్తిగా చర్చించారు. ప్రస్తుతం పరిస్థితులు, శాంతిభద్రతల రక్షణ, చర్యలు వాటిపై జిల్లా ఎస్పీ



వివరించారు. 2023 బ్యాచ్కు చెందిన ఈ ఐపీఎస్ అధికారి గతంలో వేములవాడ ఎఎస్పీ గా బాధ్యతలను నిర్వహించి, ఉట్నూర్ కు బదిలీ అవ్వడం జరిగింది.

# తక్కువ భయం ఎక్కువ ఏకాగ్రత మెరుగైన ఫలితాలు

## విద్యార్థులకు ప్రేరణనిచ్చిన ఐజ మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అలంపూర్ మార్చి 5 (విజన్ ఆంధ్ర) ఐజ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాయ్స్ హై స్కూల్)లో తక్కువ భయం -- ఎక్కువ ఏకాగ్రత -- మెరుగైన ఫలితాలు అనే అంశంపై విద్యార్థులకు ప్రేరణాత్మక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రధానోపాధ్యాయులు రాములు ఎంఈఓ వారి ఆహ్వానం మేరకు ఐజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమం ప్రారంభంలో పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ బృందం కలిసి మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ని శాలువా కప్పి ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. తమ పాఠశాలలో చదివిన ఒక విద్యార్థి ఈరోజు ఐజ పట్టణానికి ప్రథమ పౌరుడిగా ఎదగడం తమకు ఎంతో గర్వకారణమని వారు తెలిపారు.

ఈ సందర్భంగా సీఎం సురేష్ మాట్లాడుతూ,

తాను ఇదే బాయ్స్ హై స్కూల్‌లో ఒక సాధారణ విద్యార్థిగా చదివానని, అదే పాఠశాలకు ఈరోజు ముఖ్య అతిథిగా రావడం తనకు ఎంతో



గర్వంగా ఉందని, ఇది తన జన్మ సుకృతమని పేర్కొన్నారు. తన విద్యాభ్యాస కాలంలో తనకు మార్గనిర్దేశం చేసిన గురువులను స్మరించుకుంటూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం, పాఠశాలలో చదువులో, ఇతర రంగాల్లో ప్రతిభ కనబరిచిన కొంతమంది విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదివి ఉన్నత స్థానాలను చేరాలని ప్రోత్సహించారు.

విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయంలో భయం లేకుండా ఒక మంచి ప్రణాళికతో చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలమని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు విద్యే జీవితాన్ని మార్చే గొప్ప అవకాశమని తెలిపారు.

ప్రస్తుతం చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఆర్డీవో, పోలీస్ అధికారులు వంటి ఉన్నత పదవులను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే సమాజానికి సేవ చేసే గొప్ప వ్యాపారవేత్తలుగా, నాయకులుగా ఎదగాలని సూచించారు. తన పూర్వ పాఠశాలకు రావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం ప్రభుత్వ స్థాయిలో గానీ, వ్యక్తిగతంగా గానీ పూర్తిస్థాయిలో అండగా ఉంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ కూడా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. అలాగే జెడ్పిహెచ్ఎస్ బాయ్స్, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భయాన్ని తగ్గించి, ఏకాగ్రతను పెంచి, క్రమశిక్షణతో కష్టపడితే ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును విజయవంతంగా నిర్మించుకోగలడు. విద్యే మన జీవితాన్ని మార్చే మహత్తర శక్తి అని పలువురు వ్యాఖ్యానించారు.

# భావి భారత పౌరులకు 'ఓటు' చైతన్యం



**గరిడేపల్లి పాఠశాలలో ఘనంగా నమూనా ఎన్నికలు**

**అంబేద్కర్ ఆశయాలను గౌరవించాలి మండల విద్యాధికారి ఛత్రు నాయక్**

గరిడేపల్లి, మార్చి 6 విజన్ ఆంధ్ర : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి దేశ భవిష్యత్తును మార్చారని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మండల విద్యాధికారి ఛత్రు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పాఠ్యాంశాల్లో భాగంగా నిర్వహించిన 'నమూనా ఎన్నికల ప్రక్రియ'ను ఆయన ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఛత్రు నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలని, తద్వారా భవిష్యత్తులో మంచి ప్రతినిధులను ఎన్నుకునే విజ్ఞత కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఓటింగ్ విధానాన్ని ప్రత్యక్షంగా అనుభవించడం వల్ల ప్రజాస్వామ్య విలువలు పట్ల గౌరవం పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

**అధికారులుగా విద్యార్థుల సందడి:**

ఈ నమూనా ఎన్నికల్లో విద్యార్థులే పోలింగ్ అధికారులుగా, సహాయ అధికారులుగా బాధ్యతలు స్వీకరించి అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించారు. సాధారణ పౌరుల తరహాలోనే విద్యార్థులందరూ క్యూ లైన్లలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం సాయంత్రం ఓట్ల లెక్కింపు నిర్వహించి, విజేతలను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేవెళ్ల నూతన ఆర్డీవో పార్థసింహారెడ్డికి ఘన సన్మానం



చేవెళ్ల,మార్చి 05 (విజన్ ఆంధ్ర): ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఇటీవల చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె. పార్థసింహారెడ్డిని గురువారం 10వ వార్డు కౌన్సిలర్ పెద్దోళ్ల దయాకర్, జిల్లా నాయకులు డా. మల్గారి వైభవ్ రెడ్డి, చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెలి అనంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల అభివృద్ధికి అధికారుల సమన్వయం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఆర్డీవో సమర్థవంతంగా పనిచేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రైతులు, పేదలు, సామాన్య ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. దీనికి స్పందించిన ఆర్డీవో పార్థసింహారెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పందుల దొంగలు అరెస్ట్



సంగెం మార్చ్ 5 విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలో పందుల షెడ్డు నుంచి 25 పందులను దొంగతనం చేసిన ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ రాజగోపాల్, ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. గురువారం పోలీసులు వివరాలు వెల్లడించారు. మండల కేంద్రంలోని రాయపురం కొమురయ్య షెడ్డు వేసుకుని 30 పందులను పెంచుకుంటున్నాడు. అందులో 25 పందులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో చింతలపల్లి రైల్వే గేట్ వద్ద అనుమానస్పదంగా వెళ్తున్న టాటా ఇంట్రా వాహనం ౧+ 28 ౧ 4707 నంబర్ గల వాహనంలో పందులను భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతానికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితులను విచారించగా మణుగూరు ప్రాంతంలో అమ్మాలని యోచించారు. ఇటీవల పోలీసుల గస్తీ ఎక్కువగా ఉండడంతో కొంతకాలం వాహనంతో పాటు పందులను టెక్స్టైల్ సమీపంలో దాచిపెట్టారు. వాటిని తరలిస్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేయగా అందులో పందులు, ఆరుగురు వ్యక్తులు కనిపించారు. వారిని విచారించగా మండల కేంద్రానికి చెందిన ఫిర్యాదు దారుడి పందుల షెడ్డు నుంచి పందులను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. కుటుంబ ఆస్తి వివాదం నేపథ్యంలో ప్రధాన నిందితుడు కుంటపల్లి గ్రామానికి చెందిన రాయపురం రాజు తండ్రి సమ్మయ్య 45, రాయపురం రంజిత్ తండ్రి సాంబమూర్తి 29 సంగెం, పులిచేరు విజయ్ కుమార్ తండ్రి నాగయ్య 27 సంగెం, రాయపురం ఉప్పలయ్య తండ్రి కొమురయ్య 50 సంగెం, రాయపురం సాంబరాజు తండ్రి కుమారస్వామి 22 సంగెం, పెనుగొండ భార్గవ్ తండ్రి నాగేశ్వరరావు 28 పందుల వ్యాపారి నివాసం తీరం మాల పాలకేంద్రం, మణుగూరు, భద్రాది కొత్తగూడెం జిల్లా తన బంధువులతో కలిసి తన బాబాయి రాయపురం కొమురయ్య కు చెందిన పందులను దొంగతనం చేయాలని కుట్ర పన్నారు. నిందితుల నుంచి లక్ష విలువగల 25 పందులను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన



**చిత్రలేఖనం అంశంలో జిల్లా స్థాయిలో రాజాపూర్ విద్యార్థి ప్రతిభ**

కోడేరు మార్చి 5 (విజన్ ఆంధ్ర) కోడేరు మండల పరిదిలోని రాజాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ విద్యార్థి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచింది. హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాధి అవగాహన పై చిత్రలేఖనం అంశంలో జిల్లాస్థాయిలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు( లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నాగర్ కర్నూల్ లో) నిర్వహించిన పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ పాఠశాలకు చెందిన ఎన్ దివ్య ఏడవ తరగతి ప్రథమ బహుమతిని సాధించింది. జిల్లా అధికారులు ఎఎమ్ఓ కిరణ్ కుమార్, డీఎస్ఓ రాజశేఖరులు, మెమెంటో ఇచ్చి సర్టిఫికెట్ ప్రధానం చేసి అభినందనలు తెలియజేశారు. రాజాపూర్ పాఠశాలను జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపినందుకుగాను విద్యార్థి దివ్యను మార్గదర్శక ఉపాధ్యాయులు శ్రీశైలం ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి కె భాస్కర శర్మ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పంపిణీ

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 05 : సులానగర్ జడ్పిఎస్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సులానగర్ ఉపసర్పంచ్ ఉండేటి చెన్నయ్య ముఖ్య అతిథిగా పాల్గొని 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అని, విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు మరియు పెద్దలు విద్యార్థుల అభివృద్ధికి ఎప్పుడూ సహకారం అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యురాలు చింతమల్ల జ్యోతి కూడా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ధైర్యంగా రాసి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఇంటి దొంగలను పార్టీ నుండి బహిష్కరించాలి.



## కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు

తొర్రూరు మార్చ్ 05( విజన్ ఆంధ్ర) తొర్రూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ను ఓడించడమే ధ్యేయంగా పనిచేస్తున్న కాకిరాల హరిప్రసాద్ రామసహాయం. కిషోర్‌రెడ్డిలను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పి. సోమేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. కార్యక్రమంలో పి సోమేశ్వర రావు తో పాటు తోరూర్ మున్సిపల్ పరిధిలో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులు ఒకటో వార్డు తాళ్లపల్లి రమేష్ మూడో వార్డు తూర్పాటి రవి నాలుగో వార్డ్ జలగం శ్రీనివాస్ 9వ వార్డు పంజా కల్పన 15వ వార్డుబోమరబోయిన.వెంకన్న సర్పంచిగా పోటీచేసి ఓడిపోయిన చెవిటి సధాకర్ లు పాల్గొని తమపై నమ్మకంతో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి కౌన్సిలర్లుగా టికెట్ ఇచ్చి తమ గెలుపుకు ఎంతో సహకరించారని వారి సహకారం మరువలేని దని అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మని నియోజకవర్గంలో చెప్పుకునే కాకిరాల హరిప్రసాద్ రామ సహాయం కిషోర్ రెడ్డి తమ ఓటమికి ఎన్నో కుయుక్తులు పని పార్టీకి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించడమే లక్ష్యంగా పైకి మూడు రంగుల జెండా కప్పుకొని ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో తమ గెలుపుకు ఎంతో ప్రయత్నం చేస్తామని మంత్రి ని నమ్మించి వారు చేసే కుయుక్తులను మేము పసిగట్టలేక ఓడిపోయామని మా ఓటమికి వారే కారణమని అన్నారు. ప్రత్యర్థి పార్టీల కుయుక్తులను ఎదురు కోగలమని కానీ ఇంటి దొంగలనుగుర్తించలేకపోయామని ఆవేదనతో అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలలో గెలుపొందాలంటే వారిద్దరిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఇప్పటికే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఝాన్సీ రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో డిసిసి, అధ్యక్షు రాలు భూక్యా ఉమా మురళి నాయక్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల కు తగిన సాక్షాలతో ఆధారాలు అందజేస్తామని వారిని పార్టీ నుంచి బహిష్క రించే వరకు పోరాడుతామని అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ్జాల అనిల్ కుమార్ మహమ్మద్ జలీల్ జాటోత్ సురేష్ మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని ఇంటి దొంగలను పార్టీ నుండి బహిష్కరించే వరకు పోరాటం చేస్తామని తెలిపారు.

# 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరు భాగస్వాములై పనిచేయాలి



## హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టీ. మల్లికార్జున్ గౌడ్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 5 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్ టి మల్లికార్జున్ అధ్యక్షతన మున్సిపల్ అధికారులకు, వార్డ్ ఆఫీసర్ల కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమావేశం అవగాహనా కల్పించారు. అనంతరం మాట్లాడుతూ కమిషనర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళికలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పనిచేయాలని,పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత నిర్వహించాలని తెలియజేశారు. శుక్రవారం ఉదయం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి మేనేజర్ సంపత్ రావు, టీఓ రోహిత్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, మెప్మా ఎడిఎంసి సంతోషిమాత, మున్సిపల్ అధికారులు మరియు వార్డు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధికి జేకేఎమ్మార్ ఫౌండేషన్ సహాయం

## నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కుల పంపిణీ

మర్పల్లి మార్చ్ 05 (విజన్ ఆంధ్ర):పేద విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో జేకేఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆర్థిక సహాయం చేస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు పి. రామేశ్వర్ రెడ్డి తెలిపారు. మండలంలో నీ పంచలింగల్, ధామస్తపుర్, గుండ్ల మర్పల్లి, తదితర గ్రామాల్లో బుధవారం జేకేఎమ్మార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

విద్యను కొనసాగించడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఒక్కో విద్యార్థికి రూ. 2,500 విలువైన చెక్కులను అందించడం జరుగుతుందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని 10 తరగతి లో మొదటి మొదటి, రెండోవ స్థానాలు సాధించిన పేద విద్యార్థులకు ఈ ప్రోత్సహం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్‌ల ద్వారా విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ ట్రస్ట్ కోఆర్డినేటర్ శేఖర్,బక్కరెడ్డి, జైపాల్, మలేష్, నరేష్, వినయ్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దివ్యాంగులపై ప్రతాపం ఆక్రమణదారులపై ఉదారమా?

## చర్ల తాసిల్దార్‌పై బీఎస్పీ ఆగ్రహం




చర్ల, మార్చి 5 (విజన్ ఆంధ్ర): నిరుపేద దివ్యాంగులు ఏర్పాటు చేసుకున్న షెడ్డును చర్ల తాసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూల్చివేయడాన్ని భద్రాచలం బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ తీవ్రంగా ఖండించారు. 2021లో కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, అధికారుల సూచనతోనే దివ్యాంగులు అక్కడ నివాసం ఏర్పాటు చేసుకున్నారని ఆయన తెలిపారు. ఫిర్యాదు అందిన రెండు గంటల్లోనే దివ్యాంగుల ఫెన్సింగ్‌ను తొలగించిన అధికారులు, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రభుత్వ భూములను ఆక్రమించిన బడా బాబులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఆక్రమణదారుల పట్ల తాసిల్దార్ చూపుతున్న సానుకూలత వెనుక భారీగా ముడుపులు అందాయా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారని, వెంటనే బాధిత దివ్యాంగుల కుటుంబానికి 5 సెంట్ల స్థలం లేదా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# వార్డుల్లో సర్పంచ్ పర్యటన..

## మౌలిక వసతులపై ఆరా

చేవెళ్ల,మార్చి 05 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామంలో గురువారం సర్పంచ్ కౌలంపేట భాగ్యమ్మ శేఖర్ ఆధ్వర్యంలో గ్రామంలోని 1, 2, 3 వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె నేరుగా ప్రజలను కలిసి గ్రామంలో ఉన్న మౌలిక వసతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి వంటి సమస్యలను ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవడం ముఖ్యమని సర్పంచ్ భాగ్యమ్మ తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఉప సర్పంచ్ మోకిల మనీషా నవనీతం గౌడ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# మొగిలి గ్రామంలో వైభవంగా పల్లకి ఊరేగింపు శోభాయాత్ర



తానూర్,మార్చి 05(విజన్ ఆంధ్ర): మండలంలోని మొగిలి గ్రామంలో కోనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం గురువారం నాటికీ 7వ రోజుకు చేరుకుంది,సాయంత్రం గ్రామంలో పల్లకీ ఊరేగింపు శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది, ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు, గ్రామంలోని ప్రధాన విధులు గుండా శోభా యాత్ర వైభవంగా సాగింది,మహిళలు మంగళహారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు,భజన మండలి సభ్యుల భజనాలతో శోభాయాత్ర కన్నుల పండుగా సాగింది, దింతో గ్రామంలో ఎటు చూసిన ఆధ్యాత్మిక శోభా ఆగుపడింది, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి కన్నుమూత

టేకులపల్లి విజన్ ఆంధ్ర మార్చి 05 : ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గోనెల విజయలక్ష్మి (78) గురువారం రోజున అనారోగ్యంతో కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే ప్రాంతీయ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో ఆమె చేసిన సేవలను పలువురు స్మరించుకున్నారు. ఆమె స్వస్థలం మండలంలోని ముత్యాలంపాడు గ్రామం. 2006లో టేకులపల్లి జడ్పీటీసీ సభ్యురాలిగా ఆమె గెలుపొందారు. కాంగ్రెస్, తెదేపాకు సమాన సీట్లు రావడంతో టాస్ ద్వారా ఖమ్మం జిల్లా పరిషత్ చైర్పర్సన్గా ఆమె ఎన్నికయ్యారు.

అంత్యక్రియలు ఆమె స్వగ్రామమైన పెగల్లపాడు గ్రామం, తెలుగూరు లో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టి తనయుడి వివాహం:

## ప్రత్యేక ఆకర్షణగా 'పాదయాత్ర' బంధువుల సందడి



ఉట్నూర్ : నాడు పాదయాత్రలో తోడుగా నడిచిన ఆదివాసీ మహిళలకు ప్రత్యేక ఆహ్వానం పాత అనుబంధాన్ని మరువని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య -- సాక్షి వివాహ వేడుకలో ఒక అపురూప ఘట్టం చోటు చేసుకుంది. రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలు పాల్గొన్న ఈ వేడుకలో నాడు భట్టి విక్రమార్కతో కలిసి అడుగులేసిన సామాన్య ఆదివాసీ మహిళలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అడవి బిడ్డలతో అనుబంధం

గత ఎన్నికలకు ముందు సీఎల్పీ నేతగా భట్టి విక్రమార్క గారు ఆదిలాబాద్ జిల్లా బోథ్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో వీరంతా భాగస్వాములయ్యారు. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జైనూర్ మండలం బూసిమెట్టకు చెందిన వాలే లక్ష్మీబాయి, డాకూర్ రుక్మబాయి, దుర్గ సిందు, అలాగే ఉట్నూరు మండలం దేవగూడకు చెందిన మరప గంగుబాయి, సుమన్ బాయి, సీడం లక్ష్మీబాయి పాల్గొన్నారు.

పాదయాత్ర అంతా ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా, ఎండ తీవ్రతలో భట్టి విక్రమార్క గారు అలసిపోకుండా, వారి ఆరోగ్యం దెబ్బతినకుండా తమ సంప్రదాయ ఆదివాసీ పానీయాలను అందిస్తూ ఆత్మీయతను చాటుకున్నారు. మరువని కృతజ్ఞత పెళ్లి పీటలపై గౌరవం పదవులు వచ్చినా పాత మిత్రులను మరువని భట్టి విక్రమార్క గారు, తన కుమారుడి వివాహానికి వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి గౌరవించడం అక్కడి అతిథులందరినీ ఆకట్టుకుంది.



### ఎస్ ఎస్ కేబుల్ రిపోర్టర్ ను పరామర్శించిన జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్

గంభీరావుపేట మార్చి 5 విజన్ ఆంధ్ర)గంభీరావుపేట మండల ఎస్ఎస్ కేబుల్ రిపోర్టర్ టియుడబ్ల్యూజే ఐజేయూ మండలాధ్యక్షుడు అబ్దుల్ రహీం యొక్క తల్లి గత 45 రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని సిరిసిల్ల జిల్లా టి యు డబ్ల్యూ జే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ గురువారం రోజున రహీం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి యొక్క తల్లి కి ఆత్మ శాంతి చేకూరాలని, ఆ భగవంతుని కోరుతున్నానని తెలిపారు. వారి వెంట పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ అవగాహన



### ప్రింట్, టెలివిజన్ ప్రతినిధులకు హెల్మెట్లు పంపిణీ

### ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం ఏఎస్పీ

వెంకటాపురం (నూగూరు) మార్చి 05( విజన్ ఆంధ్ర ) : తెలంగాణ పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా అవగాహన అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమం వెంకటాపురం మండల కేంద్రములోని కాఫేడ్ ఆవరణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సర్కిల్ పోలీసు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం ఏఎస్పీ మనన్ భట్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఆటో డ్రైవర్లు, కారు డ్రైవర్లు, తాము నడిపే వాహనాలను అత్యంత జాగ్రత్తగా నడపాలని సూచించారు. మీపై నమ్మకం పెట్టుకుని ప్రయాణించే ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల బాధ్యత అని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి బాధితులకు మరియు వారి కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. ఇంతకుముందు రోడ్డు ప్రమాదాలకు గురైన బాధితుల సందేశాలను కూడా వినిపించారు. వారి అనుభవాలను విన్న తర్వాత రోడ్డు భద్రత ఎంత ముఖ్యమో అందరికీ మరింత స్పష్టంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మొదటి గంటను లి"గోల్డెన్ అవర్"లి గా పరిగణిస్తారని ఏఎస్పీ వివరించారు. ఆ సమయంలో క్షతగాత్రులను తక్షణమే ఆసుపత్రికి తరలిస్తే వారి ప్రాణాలను రక్షించే అవకాశం ఎక్కువగా ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లి"గుడ్ సమారిటన్"లి పథకం ద్వారా ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించిన వ్యక్తికి రూ. 25,000/- నగదు ప్రోత్సాహకం అందజేయబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ దినపత్రికల , టెలివిజన్ ప్రతినిధులకు

హెల్మెట్లు పంపిణీ చేశారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు కార్యక్రమానికి హాజరైన వాలీబాల్ జట్లకు క్రీడా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరస్వతి,వెంకటాపురం సిఐ ముత్యం రమేశ్ , వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు, వాజేడు ఎస్ఐ జక్కుల.సతీష్, పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, పి.ఎస్.ఐ లు జి. తిరుపతి రెడ్డి, ఎమ్. సాయికృష్ణ పోలీస్ సిబ్బందితో పాటు ప్రింట్, టెలివిజన్ ప్రతినిధులు, రాజకీయ నాయకులు, వాజేడు , వెంకటాపురం ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్స్ పెన్నులు పంపిణీ



సంస్థాన్ నారాయణపురం,మార్చి 5 విజన్ ఆంధ్ర: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బైకని మహేష్ చంద్ర యాదవ్ పుట్టినరోజు సందర్భంగా పదవ తరగతి చదువుతున్నవిద్యార్థులకు బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షా ప్యాడ్స్ పెన్నులు విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి భవిష్యత్తులో తల్లిదండ్రుల పేర్లు ఉపాధ్యాయుల పేర్లు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బైకనినరేందర్ యాదవ్, బైకనినందు యాదవ్, పట్నం బాలకృష్ణ గౌడ్, సింగం బిక్షపతి, రాసమల్ల ముత్యాలు యాదవ్, బాలగోని మహేష్,ముత్యాల ప్రశాంత్, హరి కాంత్, రుషిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయాల అభివృద్ధికి డా.వైభవ్ రెడ్డి విరాళాలు

చేవెళ్ల,మార్చి 05 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధిలోని నాంచేరి గ్రామంలో ఉన్న మల్లన్న-బీరప్ప ఆలయ అభివృద్ధి కోసం గురువారం యువ నాయకుడు డా.వైభవ్ రెడ్డి తన వంతు సహకారంగా రూ.50 వేలను అందజేశారు. ఈ మొత్తాన్ని గ్రామ సర్పంచ్ అశోక్‌కు అందించి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామంలోని ఈదమ్మ ఆలయ నిర్మాణం, అభివృద్ధి పనుల కోసం మరో రూ.50 వేలను విరాళంగా నాయకుడు ప్రకాష్ గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు డా.వైభవ్ రెడ్డి సేవాభావాన్ని అభినందిస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు వడ్డే గణేష్, పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



### మల్యాల మండలంలో వృద్ధురాలి

# అనుమానాస్పద మృతి

?మల్యాల, మార్చి 05 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన గూదూరి రాజేశ్వరి (80) అనే వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు

రాజేశ్వరి నిన్న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు. ఈ క్రమంలో ఇంటి సమీపంలో ఉన్న బావిలో ఆమె మృతదేహం తేలి ఉండటం గమనించారు. మృతురాలికి గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

సమాచారం అందుకున్న మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక





సంస్థాన్ నారాయణపురం, మార్చి 5 విజన్ ఆంధ్ర : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా గంగాపురం సాయి గౌడ్, ప్రధాన కార్యదర్శిగా మందుగుల సాయికిరణ్, ఉపాధ్యక్షులుగా ఉదావత్ దినేష్, కోశాధికారిగా నీళ్ల శివ,ప్రచార కార్యదర్శిగా నూతి సైదులు, సహాయ కార్యదర్శిగా నీళ్ల కిరణ్,చిలివేరు శేఖర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, ఎస్కే పాషా, కొండ శ్రీకాంత్, ఒరుగంటి లింగస్వామి,అలాగే ఫోటో గ్రాఫర్స్ నీళ్ల రాజు గౌడ్,వంగరి సాయి,బొంగు మధు,మొగిలిపాక రఘుపతి తదితరులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల రైల్వే స్టేషన్ లో తుంగభద్ర రైలును ఆపండి

### -ఎంపీ డీకే అరుణమ్మ వినతి

అలంపూర్ మార్చి 5( విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల కేంద్రంలో మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ను ఇటిక్యాల మండల ప్రజలు, బిజెపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటిక్యాల మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో తుంగభద్ర ఎక్స్ప్రెస్ రైలు ను ఆపాలని జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మండల ప్రజలు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ కి వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయంపై ఎంపీ అరుణమ్మ స్పందిస్తూ రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు.

ఈ కార్యక్రమం లో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు రామాంజనేయులు, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి, బీజేపీ ఉమ్మడి మాడలాల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, అబ్దుల్లా కిషోర్, తిమ్మారెడి ,నాగేంద్ర, భీషన మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా.. మాట నిలబెట్టుకున్న సిరిసాని శ్రీనివాస్ రెడ్డి

చేవెళ్ల,మార్చి 05 (విజన్ ఆంధ్ర):ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకోవడం నా బాధ్యత అని ఎన్కేపల్లి గ్రామానికి చెందిన సిరిసాని శ్రీనివాస రెడ్డి అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టించారు. ఎన్నికల సమయంలో గ్రామంలో రహదారి సౌకర్యం కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఈ పనులను ప్రారంభించారని తెలిపారు. గురువారం గ్రామంలో రోడ్డు పనులు కొనసాగుతున్న సందర్భంగా స్థానికులు ఆయనను అభినందించారు. ఎన్నికల్లో విజయం సాధించకపోయినా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే తన లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని శ్రీనివాస రెడ్డి తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## అందరి ఐక్యత - ఒకరికి ఆసరా

ఇంద్రవెల్లి : ఇంద్రవెల్లి మండలం లక్కుగుడ (పీప్రి) గ్రామంలో గ్రామ ప్రజలు కలిసికట్టుగా తీసుకున్న నిర్ణయం ఈ రోజు ఒక కుటుంబానికి ఆర్థికంగా సహాయపడటానికి ఉపయోగపడింది.

పెళ్లి సందర్భంగా వధువు చాహకటి జ్యోతి కుటుంబానికి చిన్నపాటి ఆర్థిక సహాయంగా రూపాయిలు 7100 గ్రామస్థులందరూ కలిసి గ్రామ పటేల్ కొరెంగ మారు గారి ఆధ్వర్యంలో పెళ్ళికూతురు కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మహజన్ ఆత్రం లాల్దేవ్, నా౹నా౹ జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు, మెస్రం బాపురావు, జ్యోతిరం, గంగారాం, సులోచన, తూర్పు బాయి, దారు బాయి మరియు వికాస్ పాల్గొనడం జరిగింది.



# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

### -మల్లేశంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

దౌల్తాబాద్,మార్చి 5(విజన్ ఆంధ్ర): మల్లేశంపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, పాఠశాల పరిపాలనా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి గజ్జల కనకరాజు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, పాఠశాల నిర్వహణ విధానాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. స్వయంపాలన దినోత్సవంలో భాగంగా విద్యార్థులు పలు బాధ్యతలు స్వీకరించారు. ఎంఈఓగా జగదీష్, ప్రధానోపాధ్యాయుడిగా అభిరామ్



వ్యవహరించగా, ఉపాధ్యాయులుగా కృతిక్, చరణ్, అయాన్, గాయత్రి, మధుశ్రీలు తరగతులను నిర్వహించారు. విద్యార్థులు పాఠాలు బోధిస్తూ ఇతర విద్యార్థులను క్రమబద్ధంగా నడిపించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు యశోద పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## గూడెం గ్రామంలో వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని శ్రీ అండాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఏడవ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి.ఆలయ కమిటీ శాశ్వత గౌరవ అధ్యక్షులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, చైర్మన్ గంభీరావుపేట రాజమణి, బాలమల్లు, ఆలయ కమిటీ పాలకవర్గం మరియు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.బ్రహ్మోత్సవాల మూడవ రోజు స్వామివారికి అష్టోత్తర శతకలాభిషేకం (108), నిత్య సుదర్శన వాహనం, అభిషేకం, హోమం, పూర్ణాహుతి, బలిహరణం, తీర్థప్రసాదం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పండితులు మాట్లాడుతూ, లోకనాయకుడైన శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ అండాల్ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాలు, మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి దివ్య ఆశీర్వాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత దాతలు సరిత రమాపతిరావు, బైరనేని వెంకటేశ్వరరావు, శ్రుతి, ఆలయ కమిటీ చైర్మన్ బాలమల్లు, విద్యాసాగర్ రావు, మాజీ ఎంపీటీసీలు చిట్నేని శ్రీనివాసరావు, ఎల్లా గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టిని అంజన్ రావు, బొంపల్లి సురేందర్ రావు, బొప్ప శంకర్, గిరి, తిరుపతి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## పరీక్షల పట్ల భయపడకుండా ఆత్మవిశ్వాసంతో చదవాలి

### -మండల విద్యాధికారి గజ్జల కనకరాజు

దౌల్తాబాద్, మార్చి 5(విజన్ ఆంధ్ర): జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను మండల విద్యాధికారి గజ్జల కనకరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు అందిస్తున్న బోధన విధానం,పాఠ్య ప్రణాళిక తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడి పరీక్షల పట్ల భయపడకుండా ఆత్మవిశ్వాసంతో చదవాలని సూచించారు. ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సందేహాలను వెంటనే నివృత్తి చేసి, పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు, ప్రత్యేక తరగతుల నిర్వహణ పద్ధతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఉపాధ్యాయులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం చామకూర అనిల్ కుమార్,ఉపాధ్యాయులు సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి ఎస్టీ కేసులు నమోదు అయిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చెయ్యాలి

### ఎమ్మార్పిస్ జిల్లా నాయకులు డిమాండ్

జగిత్యాల ఆర్ సి మార్చి 5 (విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల్ తుంగూర్ గ్రామం బీసీ గౌడ వర్గానికి చెందిన 7 గురు వ్యక్తులపై ఎస్సి ఎస్టీ కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. డి.ఎస్పీ ఎంక్వయిరీ కూడ అయ్యింది పోలీసులు వారిని తక్షణమే అరెస్ట్ చేసి జైలుకు పంపాలని ఎమ్మార్పిస్ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్పిస్ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం మాదిగ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తుంగూర్ గ్రామానికి చెందిన చుంచు రాధ భర్త (క్రీ.శే రాములు) ఆమెకు గత కొన్ని ఏండ్లు నుండి పరిచయం ఉన్నటువంటి కాంతమ్మ అనే వ్యక్తిని మా సొంత పని ఉంది కొంచం వచ్చి సహాయం చేయి అని కాంతమ్మను అనగానే సరే వస్తా అని తుంగూర్ వెళ్లారు. అయితే తుంగూర్ గ్రామానికి చెందిన చుంచు రాధ కు 212ఇ /1 లో 6 గుంటల స్థలం ఉండేది. ఆ స్థలంలో శీలం శ్రీనివాస్ గౌడ అక్రమంగా కబ్జా చేసి రేకుల షెడ్ వేసి బేస్మెట్ గోడ నిర్మించారు. అందులో అక్రమంగా నిర్మించిన షెడ్ ను తొలగించడానికి రాధ కుటుంబ సభ్యులతో పాటు పరిచయం ఉన్నటువంటి కాంతమ్మను కూడ కొంచం సాయం చేయండి అని అనడంతో ఫిబ్రవరి 13 తారీఖున షెడ్ తొలగించంగా అక్రమంగా నిర్మాణం చేసిన శీలం శ్రీనివాస్ గౌడ్ తన అనుచరులతో దాడికి పాల్పడ్డారు. రాధ కు మీరూ ఎందుకు సాయం చేస్తున్నారు అని కులం పేరుతో నానా బూతులు తిట్టుతూ చేతిలో ఉన్న సెల్ ఫోన్ ను లాగేసి నోటికి ఇష్టం వచ్చినట్లు తిడుతూ దాడికి దిగి మాదిగ కులం పేరుతో శీలం శ్రీనివాస్ అతని భార్య దేవేంద్ర, ఎండపల్లి నారాయణ, బట్టల చంద్రయ్య అతని భార్య విజయ, పూర్ణ చందర్ అతని భార్య ఆమెపై దూశించారు. వీరిపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా ఎస్సి ఎస్టీ కేసులు నమోదు అయ్యాయి. వీరిని వెంటనే పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ నాయకులు బెజ్జంకి సతీష్ మాదిగ, అనిల్ మాదిగ, సునీల్ మాదిగ, కిషన్ మాదిగ బాధితులు పాల్గొన్నారు.





## తల్లిదండ్రుల విగ్రహాలు ఏర్పాటు చేసిన తనయుడు

పెన్ పహాడ్, మార్చి 5( విజన్ ఆంధ్ర) : పెన్ పహాడ్ మండలం దూపాడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు పి న్నాని కనకయ్య. వెంకమ్మ దంపతుల విగ్రహాలను వారి చిన్న కుమారుడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖలో ( జే ఏ ఓ) జిల్లా అకౌంట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న పిన్నాని మల్లికార్జున్. (తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం కార్యదర్శి) గురువారం తన వ్యవసాయ క్షేత్రంలో తన తల్లిదండ్రుల విగ్రహాలను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తన తల్లిదండ్రులు పేద కుటుంబంతో ఉ ంటూ రోజువారి కూలీ పనులు. చేసుకుంటూ జీవనం గడిపే వారన్నారు. . వారి కష్టంతో నన్ను చదివించడంతో వారి కళలను సార్థకం చేస్తూ ఇట్టి ఉన్నత ఉద్యోగంలో కొనసాగుతున్నాను అన్నారు. నా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని.వారు నా కళ్ళ ముందు ఉన్నట్లుగా భావించి. తన జీవనశైలిని కొనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం తల్లిదండ్రుల విగ్రహాల ను ఆవిష్కరించి. తన ప్రగాఢ సంతాపం తెలిపారు. కీర్తిశేషులు

కనకయ్య వెంకమ్మ జ్ఞాపకార్థం.. ఇంటి అల్లుడు కీత కనకయ్య కస్తూరిబాయ్ దంపతులు వచ్చిన బంధు మిత్రులందరికీ మామిడి. నిమ్మ. మొక్కలను పంపిణీ చేశారు. సంతాపం తెలిపిన వారితో... వారి కుటుంబ సభ్యులు... మల్లికార్జున. వసంత లక్ష్మి. జయంత్. దినేష్. బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక



అలంపూర్ మార్చి 5 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం 3.00 గంటలకు మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలు పై చర్చించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ , 06.03.2026 నుండి 12.06.2026 వరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో, తాసిల్దార్ జ్యోతి, ఎంఇఓ రాములు, ఎస్ఐ కిరణ్ కుమార్, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ కుమారుడి వివాహానికి హాజరైన ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్

గద్వాల మార్చి 5 (విజన్ ఆంధ్ర) : హైదరాబాదు: జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ వి. లక్ష్మి నారాయణ కుమారుడు అభినవ్ వివాహ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరయ్యి నూతన వధూవరులు అభినవ్ ప్రణవి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఈనెల 7న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

### ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్.....

బాన్సువాడ మార్చి 5 (విజన్ ఆంధ్ర). ఈనెల 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యల సంతోష్ గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా

బాన్సువాడ పట్టణం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ జి టి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అయ్యాల సంతోష్ మాట్లాడుతూ. సుమారు 20 సంవత్సరాల కు పూర్వం ఉపాధ్యాయులు గా నియామక మైన డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల కు పాత పెన్షన్ ఇప్పటికీ ఒక కళగానే మారింది. మనం ఉపాధ్యాయులు గా నియామకమైనప్పటి నుండి ప్రభుత్వాల కు ఎన్నో వినతులు, విజ్ఞప్తులు చేసినాం. నోటిఫికేషన్ ప్రకారం పెన్షన్ ఇవ్వాలని కేంద్రం ఇచ్చిన 57/4, 57/5 మెమో ప్రకారం మనకు హక్కుగా రావాల్సిన పాత పెన్షన్ మనకు ఇవ్వడం లేదు. హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ప్రభుత్వము అమలు చేయడం లేదు. దీనికి ప్రధాన కారణం సమస్య పట్ల ప్రభుత్వాల కు చిత్తశుద్ధి లేకపోవడమే. సగం సర్వీస్ పూర్తయి రిటైర్మెంట్ అవుతున్నాం రాష్ట్ర రాజధాని లో



మార్చ్ 7 శనివారం రోజున ఇందిరా పార్క్ దగ్గర ప్రజా ప్రభు త్వం పాత పెన్షన్ ఇవ్వాలని విజ్ఞాపన సభను ఎస్ జి టి ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం లో బాన్సువాడ మండల ప్రధాన కార్యదర్శి పోతుగంటి వారు హనుమండ్లు, సత్యనారాయణ, వికజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితోనే కోదాడ అభివృద్ధి సాధ్యం

### - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, సుధీర్

కోదాడ, మార్చి 05 (విజన్ ఆంధ్ర) : నియోజకవర్గం అభివృద్ధి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తోనే సాధ్యమవుతుందని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ, సుధీర్ అన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన కోదాడ పట్టణ నూతనంగా ఎన్నికైన మునిసిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లకు, ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్.. మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి నాయకత్వంలో వేలకోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి కోదాడ నియోజకవర్గం లో గడిచిన 30 సంవత్సరాల నుండి అవినీతి మచ్చ లేకుండా పాలన కొనసాగిస్తున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కి దక్కుతుందన్నారు.తాగునీరు, సాగునీరు, డ్రైనేజ్, సిసి రోడ్లు, అన్ని గ్రామాలకు రోడ్ల సౌకర్యం తో పాటు విద్య, వైద్యం, ఇందిరామ్మ ఇల్లు, తో ప్రజలకు బావితరాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు



రచించి ఎలాంటి వర్గ బేధాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు.మచ్చలేని నాయకుల నాయకత్వంలో మనందరం పనిచేయడం అదృష్టమన్నారు. నూతన పాలకవర్గ సభ్యులు కోదాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాలని భావితరాలకు ఉపయోగపడే విధంగా సంక్షేమమ్ అభివృద్ధిని అందించాలని వారిని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపాలిటీ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను, మార్కెట్ చైర్మన్ పాలక సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్మన్ రాజేశ్వరి, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వీరబాబు, వేంకట రెడ్డి, సూర్యం, వేంకటేశ్వర్లు, కోటయ్య, మణెమ్మ, నర్సిరెడ్డి, శ్రీను,అభిరామ్, శ్రీనివాస్అ,మర్ సింగ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజనేయ స్వామి దేవస్థానంలో భక్తులకు మజ్జిగ పంపిణీ ప్రారంభం

మల్యాల, మార్చి 05 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో నూతనంగా ఇంచార్జి ఈఓ గా బాధ్యతలు చేపట్టిన ఈవో ఎల్. రమాదేవి వేసవి కాలంలో ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఈఓ మాట్లాడుతు దేవస్థానం వేరుగు నుండి మరియు డోనర్ల సహకారంతో స్వామి వారిని దర్శించుకొనే భక్తులకు ఆలయంలో మజ్జిగ అందజేయనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ఈవో రమాదేవి ప్రధాన ఆలయం పరిసరాలు, ఆలయ కార్యాలయం, పారిశుభ్రత, విఐపీ పార్కింగ్, టికెట్ కౌంటర్లు, ముఖ్య బుకింగ్ కేంద్రాలు తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఆలయ ఉద్యోగులతో మాట్లాడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించిన పరిచారిక పోస్టుల పరీక్షల్లో ఉత్తీర్ణులైన ముగ్గురు అభ్యర్థులను కొండగట్టు ఆలయానికి



పరిచారికులుగా టి హరికృష్ణ ప్రసాద్, వి .అరుణకుమార్, టి.గోపి లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ హరిహరనాద్, పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకానికి మరొక బలమైన అడుగు

## కోదాడలో శ్రీనిధి శారీస్ అండ్ మ్యాచింగ్ సెంటర్ ప్రారంభం

### -మహిళల స్వయం ఉపాధికి ప్రోత్సాహం



కోదాడ, మార్చి 05 (విజన్ ఆంధ్ర): మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం కింద కోదాడ పట్టణంలో మరో స్వయం ఉపాధి కేంద్రం ప్రారంభించారు. కోదాడ పట్టణంలోని పాత పోస్ట్ ఆఫీస్ బజార్లో శ్రీనిధి శారీస్ అండ్ మ్యాచింగ్ సెంటర్ ను కోదాడ మున్సిపల్ చైర్పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, వైస్ చైర్పర్సన్ దేవరపల్లి మల్లేశ్వరి, మున్సిపల్ కమిషనర్ ఏ. రమాదేవి లు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలపడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని తెలిపారు. ముఖ్యంగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. పట్టణంలో ప్రారంభమైన శ్రీనిధి శారీస్ అండ్ మ్యాచింగ్ సెంటర్ మహిళలకు ఉపాధి కల్పించడంతో పాటు స్థానిక ప్రజలకు నాణ్యమైన వస్త్రాలను అందుబాటులోకి తీసుకురానుందని తెలిపారు. మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావాలని, స్వయం ఉపాధి ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని నాయకులు సూచించారు. ఇలాంటి వ్యాపారాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధిని సాధించడంతో పాటు సమాజంలో తమ స్థానం మరింత బలపరుచుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడో వాడు కౌన్సిలర్ వంగూరి గోపి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ సుల్తానీ సుజాత రాంబాబు, మెప్మా సీఓ వెంకన్న, సి ఎల్ ఆర్ పి రాణి, నిర్వాహరాలు బచ్చలకూర అనూష ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతియ మహిళా దినోత్సవం కరపత్రాలు విడుదల

ఉట్నూర్, మార్చి 05, (విజన్ ఆంధ్ర) ఉట్నూర్ మండలం కేంద్రంలోనీ ఆదివాసీ గిరిజన భవనంలో రంజి ట్రోపి క్రికెటర్ గౌరవ నాగేందర్ మరియు రా మహిళా కమిషన్ కుంర ఈశ్వరి బాయి చేతుల మీదగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం కరపత్రలు విడుదల చేయడం జరిగింది. ఈ నెల మర్చి 8 నా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కుంరం భీమ్ కాలనిలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వ ర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున ఆ కార్యక్రమనికి హాజరు కావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్క బాపూ రావు తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పెందోర్ దాదిరావు తుడుందెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, మెస్రం దుర్గు జిల్లా సర్మేడి గౌరవ అధ్యక్షులు, తొడసాం అమృత్ రావు రాయి సెంటర్ జిల్లా మేడి, నైతం చిత్రు సర్మేడి ఉట్నూర్ మత్తడి, ఆడ భీంరావ్ పాట్నాపూర్ బోథ్ సర్మేడి, మెస్రం దుర్గు సర్మేడి గిన్నెరా, మెస్రం శంబు మెడిగూడ, మండడి జాకు ఝురి, మెస్రం మోతిరం తుడుందెబ్బ నార్నూర్ ఉపాధ్యక్షులు, పెందోర్ దీపక్ శాఖ, నైతం గజానంద్ సమస్త ఆదివాసీ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



### - పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన
### - ఎంఈఓ అశోక్

మర్పల్లి, మార్చ్ 05 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని ఎంఈఓ అశోక్ స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్య వనరుల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ అశోక్ మాట్లాడుతూ.. విద్యార్థులు నోట్స్‌ను సమయానికి సరిచూసి నోట్స్ కరెక్షన్ చేసి సరైన మార్గనిర్దేశం చేయాలని టీచర్లకు సూచించారు. అలాగే తరగతి గదిలో పాఠాలు బోధించేటప్పుడు విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా బోధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా విద్యలో ముందుకు సాగేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా విద్యాబోధన చేయాలన్నారు. విద్యార్థుల చదువుపై నిరంతరం పర్యవేక్షణ చేసి, వారి ప్రతిభను వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో బోధన నాణ్యత పెంపొందించి, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధన చేయడం జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు చదువులో రాణించాలని కోరారు.

### పోలీసుల దెబ్బలు తట్టుకోలేక

# యువ రైతు ఆత్మహత్య

### -కుటుంబ సభ్యుల ఆరోపణ



–గద్వాల మార్చి 5 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలానికి చెందిన కుమ్మరి శేషన్న (తండ్రి నాగరాజు సాయి) తన సొంత పొలంలో చెట్టుకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటి సమస్యలపై గొడవలతో పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినది. పోలీసులు అవమానపరిచి కొట్టారని మనస్తాపానికి గురై ఈ దారుణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యుల ఆరోపిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి ఐదు (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న పుణ్యక్షేత్రాలు, చరిత్రత్మక ప్రదేశాలు, ప్రాజెక్టులను పర్యాటక ప్రాంతాలుగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.

టూరిజం పాలసీలో భాగంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 27 స్పెషల్ టూరిజం ఏరియాలను ఇదివరకే ప్రకటించగా అందులో ఒకటైన జోగులాంబ గద్వాల జిల్లాలో పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు ఐ డెక్ (ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ కర్ణాటక లిమిటెడ్) ఆర్కిటెక్చర్స్ ప్రతిపాదనలపై గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

అలంపూర్ ఆలయాల వద్ద ప్రసాద్ స్కీం, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశారని, భక్తులకు ఉపయోగపడే విధంగా నిర్మాణాలు, ఆలయాల వద్ద పచ్చదనం పెంచేందుకు



అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద యాత్రికుల వసతి సౌకర్యార్థం అవసరమైన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేయాలన్నారు. బీచుపల్లి ఆలయం వద్ద కృష్ణా నది మధ్యలో ఉన్న నిజాం కొండ ఐలాండ్ ను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రతిపాదనలు చేయాలని సూచించారు. గద్వాల కోట బురుజుల అభివృద్ధితోపాటు కోట సందర్శనార్థం వచ్చే పర్యాటకులకు కావాల్సిన సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జూరాల ప్రాజెక్టు వద్ద ఇప్పటికే రూ.15 కోట్లతో థీమ్ పార్క్ ను నిర్మిస్తున్నందున, అవసరమైన ఇతర పర్యాటక నిర్మాణాలను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జూరాల ప్రాజెక్టుతో పాటు బీచుపల్లి కృష్ణా నదిలో బోటింగ్ ఏర్పాటుకు పరిశీలించాలని సూచించారు. గద్వాల చేనేత చీరల ప్రత్యేకత వివరిస్తూ ఎక్స్పీరియన్స్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు చేయాలన్నారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను వివరిస్తూ జాతీయ రహదారి 44 మీదుగా పలుచోట్ల ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలో పలు పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, వీటిని అభివృద్ధి పరిచి విస్తృత ప్రచారం కల్పిస్తే పర్యాటక శాఖకు మంచి ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. ఐ డెక్ సంస్థ పర్యాటక శాఖను సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి కృష్ణయ్య, నీటి పారుదల శాఖ ఈఈ శ్రీనివాస్, టూరిజం డిప్యూటీ ఈఈ పర్సవేది, ఏఈ నరేష్, బీచుపల్లి ఆలయ ఈవో రామన్ గౌడ్, ఐ డెక్ సంస్థ ప్రతినిధులు గాబ్రియల్, సాత్విక, తదితరులు పాల్గొన్నారు.

## పర్ రెడ్డిగూడెంలో రూ. 6 లక్షలతో సిసి రోడ్డు పనుల ప్రారంభం

గరిదేపల్లి, మార్చి 06 విజన్ ఆంధ్ర : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక నిధులతో, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గరిదేపల్లి మండలంలోని పర్ రెడ్డిగూడెం గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. గ్రామంలో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గురువారం ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి ఘనంగా ప్రారంభించారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేతువెల్లి నరసయ్య, ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి పాల్గొని పనులను పర్యవేక్షించారు. వారితో
- గరిదేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు: త్రిపుర అంజన్ రెడ్డి
- మాజీ జడ్పిటిసి: పెండెం శీను
- పంచాయతీ కార్యదర్శి: పోరండ్ల రేణుక

వీరితో పాటు వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని, అభివృద్ధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేశారు. నాణ్యతతో, త్వరితగతిన ఈ రోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్థులు కోరారు.

## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన చింపుల సత్యనారాయణ రెడ్డి



చేవెళ్ల,మార్చి 05 (విజన్ ఆంధ్ర) : పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబెర్ చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు దేవుని ఎర్రవల్లిలో హరిజన్ జంగయ్యకు నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గృహ సౌకర్యం కల్పించేందుకు వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన కుటుంబాలకు ఇల్లు అందించడంతో వారి జీవన స్థితిగతులు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు ఉపాధ్యక్షుడు హరిజన్ శివ్వయ్య, ఏదిరే చెంద్రయ్య, బక్కయ్య, పత్తి కిష్టయ్య, జావీద్, ఏదిరే యాదయ్య, కరికె మల్లేశం, చింపుల మల్లారెడ్డి, సాకలి మల్లేష్ పాల్గొన్నారు.

## చిట్యాల సురేష్ చిత్రపటానికి నివాళులు

పెన్ పహాడ్, మార్చి 5 ( విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవలే అనారోగ్య కారణాలతో మరణించిన చిట్యాల సురేష్ చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ లేని లోటు కుటుంబానికి తీరని లోటు అని సురేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు. ఆయన వెంట టిఆర్పి జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య,టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు,పెన్ పహాడ్ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల అంజయ్య, ఆత్మకూరు (ఎ) మండల పార్టీ అధ్యక్షుడు బొల్లె సైదులు,మధు,మామిడి శోభన్ బాబు గౌడ్, వట్టె లింగరాజు, మామిడి ఉదయ్, ఐ.రాంబాబు, మామిడి అంజయ్య, మామిడి జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.



# 10 లీటర్ల గుడుంబా స్వాధీనం

**-యెంధా గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహణ.**
**-గుడుంబా పై ప్రత్యేక డ్రైవ్ -- 10 లీటర్ల గుడుంబా స్వాధీనం, రెండు కేసులు నమోదు.**
**-నంబర్ ప్లేట్లు లేని 5 బైకులు స్వాధీనం.**
**-అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరిక.**
**-ఉట్నూర్ సిఐ ఎం ప్రసాద్**



ఉట్నూర్, మార్చి 5, (విజన్ ఆంధ్ర) : ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉట్నూర్ మండలం యెంధా గ్రామంలో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఉట్నూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం ప్రసాద్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఎస్సై గుంపుల విజయ్ , ఇందరవెల్లి ఎస్సై ఈ సాయన్న , నార్నూర్ ఎస్సై శ్రీ సాయి మరియు మొత్తం 18 మంది పోలీసు సిబ్బందితో గ్రామంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.
ఈ సందర్భంగా అక్రమంగా తయారు చేస్తున్న గుడుంబాపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించగా 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నంబర్ ప్లేట్లు లేకుండా సంచరిస్తున్న 5 మోటార్ సైకిళ్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్థులతో సమావేశమై గుడుంబా తయారీ, గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పోలీసులు సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు.
ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల రక్షణ, భద్రత కోసం ఇటువంటి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు (కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు) కొనసాగుతాయని తెలిపారు.

# వైభవంగా శంకరాచార్య విగ్రహావిష్కరణ

**- మనిషిలోని చైతన్యమే పరమాత్మ**
**- మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి**
**- 108 విగ్రహాలు ఏర్పాటు చేస్తాం ట్రస్ట్ చైర్మన్**
**- అల్లాడి వీరేశం ప్రకటన**



జహీరాబాద్ మార్చ్ 05 (విజన్ఆంధ్ర) : అహం బ్రహ్మాస్మి, అయమాత్మా బ్రహ్మ, తత్వమసి, ప్రజ్ఞానం బ్రహ్మ అనే నాలుగు వేద మహావాక్యాలను ప్రపంచానికి తెలియజేసి భారతీయ సనాతన ధర్మాన్ని ప్రచారం చేసిన గొప్ప సద్గురువు ఆదిశంకరాచార్యులు అని అని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్, మహామండలేశ్వర్, డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. గురువారం ఆలయ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి విగ్రహావిష్కరణను మాతృశ్రీ అనసూయ మాత చేతుల మీదుగా భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. అంతకుముందు శంకరాచార్యుల విగ్రహాన్ని బర్దిపూర్ మాడ వీధుల్లో ఘనంగా ఊరేగింపుగా నిర్వహించారు. గణపతి పూజ, మహా మృత్యుంజయ యజ్ఞం, దత్త యజ్ఞం, పూర్ణాహుతి అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య భక్తుల సమక్షంలో జగద్గురు ఆది శంకరాచార్యులుశంకరాచార్యుల విగ్రహాన్ని వైభవంగా ఆవిష్కరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల దేవాలయ కమిటీలు సహకరిస్తే లేదా దత్తగిరి చారిటబుల్ ట్రస్టును సంప్రదిస్తే, అక్కడ శంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తామని దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం ప్రకటించారు. అల్లాడి వీరేశం భక్తి సేవలను గుర్తించి రంభాపురి జగద్గురువులు దాన విశారద అనే బిరుదులు అందించారు. అదేవిధంగా జహీరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉజ్వల రెడ్డి విగ్రహాల ఏర్పాటుకు సహకరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తడూల్ ఆశ్రమ పీఠాధిపతి రాజేశ్వర శివాచార్య,విశ్వ మానవ ధర్మ ప్రచార పరిషిత్ సభ్యులు నీల వెంకటేశం, పునీత్ దీక్షిత్, నర్సింగ్ రావు, రాజు పాటిల్, ప్రసాద్, సాయి రెడ్డి విట్టల్ రెడ్డి, బెజగం రాజయ్య, రాజేశ్వర్ సెట్, పాల్గొన్నారు. ఉత్సవాలు వీక్షించేందుకు జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, వికారాబాద్, బీదర్, సదాశివపేట్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు తగు ఏర్పాటు చేశారు.

# కాళేశ్వర ఆలయంలో మంత్రి దంపతులకు వివాహ వార్షికోత్సవ పూజలు,



మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర ) , దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా, అనంతరం శుభానంద పార్వతీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య దంపతులకు ఆశీర్వచనాలు అందించారు.
పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ ప్రాంగణంలో స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను సాదరంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ,గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్ ఆలయ మాజీ డైరెక్టర్ లు మెంగాని అశోక్, గందేసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, మాజీ సర్పంచ్ బందెల సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేవెళ్లి నాగరాజు మాచర్ల బ్రదర్స్ అరుణ్ కిరణ్ సి గంధసిరి మధుసూదన్, దూది వెంకటస్వామి, అరెవెల్లి సంపత్, భక్తులు పాల్గొన్నారు.



# మహిళా సంఘం భవనానికి భూమి పూజ

- గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్



జహీరాబాద్ మార్చ్ 05 (విజన్ఆంధ్ర) : ఝరాసంగం మండలం కప్పాడ్ గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణానికి గురువారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కీర్తన ప్రభాకర్, ఉప సర్పంచ్ బీరదర్ లక్ష్మి సురేష్ భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్ రావు పాటిల్ మాట్లాడుతూ... మహిళా సంఘాల సభ్యులు తమ సమావేశాలు మరియు ఇతర కార్యక్రమాలను సొంత భవనంలో నిర్వహించుకోవడం వల్ల వారి ఆర్థిక, సామాజిక సాధికారత మరింత బలపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగడం అవసరమని, ఈ భవనం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేతకి డైరెక్టర్ మల్లప్ప పాటిల్, మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్, కుప్పానగర్ సర్పంచ్ రాజు స్వామి, మాజీ సర్పంచ్ నందప్ప పటేల్, కాంగ్రెస్ నాయకులు సంగ్రామ్ పటేల్, వేణుగోపాల్, డప్పూర్ సంగమేష్, శ్రీకాంత్ రెడ్డి, మారుతి రావు పాటిల్, సుభాష్ బసవరాజ్ పటేల్, సయ్యద్ షకీల్, నావజ్ రెడ్డి, గోపాల్, సంఘమేశ్వర్, వార్డు సభ్యులు మొల్ల మౌలానా, మంగలి సుధాకర్, మ్యాతరి మహేష్, గ్రామ సంఘం అధ్యక్షురాలు బి. అనిత, కార్యదర్శి సూకన్య, వీఓఏ ఖాజా, రాజు తదితరులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

జిన్నారం/ మార్చ్ 05 (విజన్ ఆంధ్ర న్యూస్) : జిన్నారం మున్సిపల్ కేంద్రంలో న్యూలాండ్ పరిశ్రమ సౌజన్యంతో 57 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వసతులతో నూతన భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, పరిశ్రమ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక '

ముత్తారం,మార్చి 05(విజన్ ఆంధ్ర): ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ముత్తారం మండలంలో మార్చి 6 నుంచి 15 వరకు 10 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. గ్రామపంచాయితీ సమావేశాలు, కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీలు, మార్కెట్లు తదితర ప్రదేశాల్లో శుభ్రత కార్యక్రమాలు చేపడతారు. ఇంటింటా తడి-పొడి చెత్త వేరు చేయడం, కంపోస్ట్ పెట్ల నిర్వహణపై అవగాహన కల్పించనున్నారు. పేరుకుపోయిన ఘన వ్యర్థాల తొలగింపు, ఈ-వేస్ట్ సేకరణ డ్రైవ్ కూడా నిర్వహిస్తారు. రోడ్లు, డ్రైన్లు శుభ్రపరిచడం, బ్లీచింగ్-లైమ్ చల్లడం, నీటి ట్యాంకుల క్లోరినేషన్ చేపడతారు. చివరి రోజు శానిటరీ కార్మికులకు సన్మానం, PPE కిట్ల పంపిణీతో పాటు ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నారు.

## పారిశుధ్య కార్యక్రమాలు, పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి ...!

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర): 6వ తేదీ నుండి ప్రారంభం కానున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో గురువారం వివిధ శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు సేవలను వేగవంతంగా అందించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో ఉన్న పనుల పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ, డీపీఓ శ్రీలత, మున్సిపల్ కమిషనర్ జోనా, డీఎల్పీఓ మల్లికార్జున రెడ్డి అన్ని మండలాల ఎంపీడీఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మాట్లాడినందుకు విద్యార్థులకు శిక్ష..

-ముస్తాబాద్ నవజ్యోతి పాఠశాలలో వివాదం

విజన్ ఆంధ్ర,ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలోని నవజ్యోతి పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులపై విధించిన శిక్ష వివాదాస్పదంగా మారింది. పాఠశాలలో తెలుగు మాట్లాడుతున్నారని, భాషా నియమాలను పాటించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులందరినీ గంటపాటు క్లాస్‌రూమ్ బయట నిలబెట్టినట్లు సమాచారం. అనంతరం రేపు (05-03-2026) ఒక రోజు పాటు పాఠశాల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాతృభాష అయిన తెలుగులో మాట్లాడినందుకు శిక్షించడం అన్యాయమని, ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని వారు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచుతాయని, పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సూర్య రిపోర్టర్ మండల విద్యా అధికారిని (ఎంఈఓ) వివరణ కోరగా, ఆయన స్పందిస్తూ పాఠశాలను త్వరలోనే సందర్శించి విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకుంటామని తెలిపారు. ఆరోపణలు నిజమని తేలితే పాఠశాల యాజమాన్యంపై తగిన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# రోడ్డు ప్రమాదానికి కారణమైన కార్ డ్రైవర్‌కు 15 నెలల జైలు శిక్ష, రూ.2500 జరిమానా

- తీర్పు వెల్లడించిన కోదాడ మొదటి అదనపు న్యాయమూర్తి మహమ్మద్ ఉమర్

అనంతగిరి, మార్చి 05 (విజన్ ఆంధ్ర): 2024 సంవత్సరం ఫిబ్రవరి నెలలో అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధి తమర బండ పాలెం గ్రామ శివారులో గల గోండ్రియాల వెళ్లే దారిలో గల నూతన బైపాస్ అండర్ పాస్ వద్ద కార్, ద్విచక్ర వాహనం రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి మరణించగా, వెనక కూర్చున్న వ్యక్తి గాయపడినాడు. పల్నాడు జిల్లాకు చెందిన కారును నడుపుతున్న షేక్ బాజీ అను అతను కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ గోండ్రియాల గ్రామానికి చెందిన బండారు మోహన్ రావు అనే వ్యక్తి నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడం జరిగినది అని అనంతగిరి ఎస్ఐ నవీన్ తెలిపారు. ఈ ప్రమాద ఘటనలో బండారు మోహన్ రావు అక్కడికక్కడే మరణించగా, మోటార్ సైకిల్ వెనుక కూర్చున్న బండారు పవన్ గాయపడినాడు. మృతుని భార్య బండారు రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై అనిల్ రెడ్డి కేసు నమోదు చేయగా, ప్రస్తుత ఎస్సై నవీన్ కుమార్ దర్యాప్తు పూర్తి చేసి కేసు అభియోగ పత్రాలను ఆధారాలతో సహా గౌరవ న్యాయస్థానం నందు ఫైల్ చేయడం జరిగింది. ఈ యొక్క విషయంలో కోదాడ మొదటి అదనపు న్యాయస్థానం యొక్క న్యాయమూర్తి కేసు నందు సాక్షాదారాలను పరిశీలించి నిందితుడునీ అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా కారునీ నడపడం వల్ల ప్రమాదం జరిగి ఒకవ్యక్తి మరణించాడని మరొక వ్యక్తి గాయపడినాడని నిర్ధారించి కారు డ్రైవర్ అయిన షేక్ బాజీ కు 15 నెలల పాటు జైలు శిక్ష 2,500 రూపాయల జరిమానా విధించడం జరిగింది. 2,500 రూపాయలు చెల్లించని యెడల అదనంగా మరో 15 రోజుల పాటు సాధారణ జైలు శిక్ష ఉంటుంది అని తీర్పును వెలువరించినారు. ఈ యొక్క కేసు నందు ప్రాసిక్యూషన్ తరపున మహమ్మద్ గౌస్ పాషా కేసును వాదించాడు. ఈ కేసులో పోలీస్ ఏడుకొండలు సిడిఓ సహకరించారు. ఈ కేసు వివరాలను అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ వెల్లడించారు.

# సీసీ రోడ్లు పనులు ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం మార్చి 5 విజన్ ఆంధ్ర: సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీలో గురువారం సీసీ రోడ్ల పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్నటువంటి సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్య, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి వార్డ్ సభ్యులు పందుల యాదగిరి గౌడ్, సూరపల్లి వెంకటేష్, కట్ల వనజ భాస్కరాచారి, సభావత రఘునాయక్, సింగం బిక్షపతి, దూసర్ల శివసాగర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు చిలుకూరు అంజయ్య, చిలుకూరి శ్రీనివాస్, సిపిఐ నాయకులు దోర్నాల బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, సింగం కృష్ణ, బద్దం గిరి గౌడ్, ఎండి హర్షద్, వెంకటేష్ గుప్తా, బానోతు కిరణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జంగేడు కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



విద్యార్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్

పరీక్షలకు ధైర్యంగా సిద్ధం కావాలని సూచన

మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర ) జంగేడు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి వారు ఎలా ఉన్నారు, బాగా చదువుతున్నారా అంటూ వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

అనంతరం 6వ, 10వ తరగతులు మరియు ఇంటర్ తరగతులను పరిశీలించారు. వసతి గృహంలో నిత్యావసర వస్తువుల నిల్వలు, భోజనశాల, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, డైనింగ్ హాలు, ఆర్ ఓ ప్లాంట్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా టాపర్‌ేనని ఎవరూ తక్కువకాదని బాగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదవి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం అందిస్తామని తెలిపారు.

10వ తరగతి పరీక్షలకు ఇంకా 9 రోజులు మాత్రమే సమయం ఉందని పేర్కొంటూ, విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించి పరీక్షలపై భయం తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలు అంటే బయపడొద్దని ధైర్యంగా వ్రాయాలని తెలిపారు.

ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులను ఇప్పటి వరకు ఎన్ని పరీక్షలు వ్రాశారు, ఎలా రాశారు, ఇంకా ఎన్ని పరీక్షలు మిగిలి ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పరీక్షలు కూడా బాగా వ్రాయాలని సూచించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని బెస్ట్ విషెస్ తెలిపారు. అనంతరం సైన్స్, ఎలక్ట్రానిక్ మెషిన్ ల్యాబ్‌ను పరిశీలించారు. ప్రహరీ నిర్మాణ పనులు వేగవంతం చేపించాలని డీఈఓకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, డీఈఓ రాజేందర్, ఎస్ఓ ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కేసుల విచారణలో ఫోరెన్సిక్ నివేదికలు కీలకం

- జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఏ. నాగరాజ్

మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర ) : కేసుల విచారణలో ఫోరెన్సిక్ నివేదికలు కీలకమని, వాటిపై న్యాయవాదులు పూర్తిస్థాయి అవగాహనా కలిగి వున్నప్పుడే కేసుల విచారణ సులువవుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఏ. నాగరాజ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రొబేలాబ్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ మరియు అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో ఫోరెన్సిక్ నివేదికలు, వేలిముద్రల అనాలసిస్, చేతిరాత విశ్లేషణ, సైబర్ ఫోరెన్సిక్స్ అనే అంశాలపై జరిగిన కార్యక్రమంలో జడ్జి గారు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ ఎఫ్.ఎస్.ఎల్ నివేదికలు సకలలంలో సేకరించి, వాటిని విశ్లేషించి, సరైన పద్దతిలో కోర్టు ముందు పెట్టినప్పుడు కేసుల పరిష్కారం వీలవుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రొబేలాబ్ ఫోరెన్సిక్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మోహన్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందరపు శివకుమార్, భూపాలపల్లి ఎస్సై రవళి, సీనియర్ న్యాయవాదులు కూనూరి సురేష్ కుమార్, పి.ఆనంద రావు, మంగళపల్లి రాజ్ కుమార్, కే. చిరంజీవి, సంగేమ్ రవీందర్, జి.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర ) పరీక్షల నిర్వహణ విధానం, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీటింగ్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, ఇన్విజిలేటర్ల విధులు, విద్యార్థుల హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం, భద్రత వంటి అవసరమైన సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లో నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు ఎలాంటి మాల్ప్రాక్టీసులకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులను నిశితంగా పరిశీలించిన తదుపరి మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఈ కేంద్రంలో ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని సీఎస్ ను అడిగి తెలుసుకున్నారు. మొదటి సంవత్సరం పరీక్ష జరుగుతుందని 228 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 10 మంది గైర్హాజరు అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, పరీక్షల విభాగం చీఫ్ సూపరింటెండెంట్ సదానందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మాట్లాడినందుకు విద్యార్థులకు శిక్ష..

- ముస్తాబాద్ నవజ్యోతి పాఠశాలలో వివాదం

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలోని నవజ్యోతి పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థులపై విధించిన శిక్ష వివాదాస్పదంగా మారింది. పాఠశాలలో తెలుగు మాట్లాడుతున్నారని, భాషా నియమాలను పాటించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థులందరినీ గంటపాటు క్లాస్‌రూమ్ బయట నిలబెట్టినట్లు సమాచారం. అనంతరం రేపు (05-03-2026) ఒక రోజు పాటు పాఠశాల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాతృభాష అయిన తెలుగులో మాట్లాడినందుకు శిక్షించడం అన్యాయమని, ఇది విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే చర్య అని వారు పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచుతాయని, పాఠశాల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై సూర్య రిపోర్టర్ మండల విద్యా అధికారిని (ఎంఈఓ) వివరణ కోరగా, ఆయన స్పందిస్తూ పాఠశాలను త్వరలోనే సందర్శించి విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకుంటామని తెలిపారు. ఆరోపణలు నిజమని తేలితే పాఠశాల యాజమాన్యంపై తగిన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు..

జిల్లాలో 99 రోజులపాటు నిర్వహించే ఆరోగ్య సేవలు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ..!

మహాదేవపూర్ మార్చి 05 (విజన్ ఆంధ్ర ) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 99 రోజులపాటు నిర్వహించే ఆరోగ్య సేవలకు వైద్యులు సిబ్బంది సిద్ధం కావాలని బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ పిలుపునిచ్చారు గురువారం ఐడిఓసి నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ భాగాల పిఓ ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు వైద్యులు సిబ్బంది నియామకం చేపట్టిందని, 2047 నాటికి అందరికీ ఆరోగ్యం లక్ష్యంతో హెల్త్ మిషన్ వంద శాతం అమలు పేరిట 100 రోజుల కార్యక్రమం నిర్వహణ ప్రణాళికను రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు మహిళలకు 30 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. ఆర్ బి ఎస్ కే బృందాలతో నాలుగు దశల్లో అవసరమైన వైద్య సేవలను అందించేందుకు వైద్య శాఖ సిద్ధమైనదని తెలిపారు. వందరోజుల ఆరోగ్య కార్యక్రమములో

అసంక్రమణ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ 99 రోజుల పాటు ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు నాలుగు దశల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. తొలిదశ 6.3. 26 నుండి 31. 3. 26 వరకు మహిళలలో రక్తహీనత లోపం రొమ్ము, గర్భాశయం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో 6 నుంచి 18 ఏళ్ల వయసు గల విద్యార్థులకు ఈ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రెండో విడత 1.4 26 నుండి 15. 4. 26 వరకు 30 ఏళ్ల వయస్సు దాటిన వారికి మధుమేహం రక్తపోటు వ్యాధుల నిర్ధారణను పరీక్షలు నిర్వహించి చికిత్స ప్రారంభించాలని తెలిపారు.

మూడోదశ 16. 4. 26 నుండి 15. 5. 26 వరకు హెచ్ఐవి, టీబి ఇతర అంటు వ్యాధులకు సంబంధించి నిర్ధారణ పరీక్షలు చేయాలని తెలిపారు. డెంగీ, అతిసారం వడదెబ్బ వంటి వ్యాధులను గుర్తించి వైద్య సేవలు అందించాలని సూచించారు. వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

నాలుగవ దశ 16. 5. 26 నుండి 12. 6. 26 వరకు వివిధ కీలక విభాగాలకు చెందిన వైద్య నిపుణులచే పిహెచ్సిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి ఆ వ్యాధులకు సంబంధించి మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షల అనంతరం అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ శ్రీదేవి డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ దేవేందర్, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ ప్రమోద్ మెడికల్ ఆఫీసర్లు ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య వెంటనే పరిష్కారం



జిన్నారం మార్చ్ 05 (విజన్ ఆంధ్ర న్యూస్ )లి జిన్నారం జిన్నారం మున్సిపల్ నాలుగ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కౌన్సిలర్ స్వప్నరాజేందర్ రెడ్డి సమస్యను వెంటనే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా ఎమ్మెల్యే విద్యుత్ అధికారులను,మున్సిపల్ చైర్మెన్ జనార్ధన్, వైస్ చైర్మెన్ ప్రతాప్ రెడ్డిని ఆదేశించారు. వెంటనే నాలుగ వార్డులో ఉన్న సమస్యను గుమ్మడిదల విద్యుత్ ఏడి దుర్గాప్రసాద్ దగ్గరుండి పరిష్కారం చేశారు. నూతన విద్యుత్ ట్రాన్స్ ఫర్, కేబుల్ కి వెంటనే మంజూరి ఇస్తానని తెలిపారు. స్థలం చూపిస్తే వెంటనే ట్రాన్స్ ఫారం ఏర్పాటు చేస్తామన్నారు. దీనితో ఐదు సంవత్సరాలుగా నాలుగవ వార్డులో వున్న ఓవర్ లోడ్ సమస్య తీరుతుందని తెలిపారు. సమస్యపై చురుకుగా స్పందించిన కౌన్సిలర్ స్వప్నరాజేందర్ రెడ్డి ని వార్డు ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గాండ్ల శ్రీనివాస్,బాలుచారి, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్‌లో చోరీ

### రెండు లక్షల రూపాయల వరకు

### బంగారం వెండి నగదు చోరీ...





పోరునా విలపిస్తున్న బాధితురాలు రాజేశ్వరి..

విజన్ ఆంధ్ర :శంకరపట్నం: మొలంగూర్ గ్రామంలో ఓ నిరుపేద ఇంట్లో చోరీ, ఆ పేద కుటుంబంలోని బంగారం వెండి నగదు ఎత్తుకెళ్లిన గుర్తుతెలియని వ్యక్తులు. ఈ సందర్భంగా బాధితురాలు మరాఠీ రాజేశ్వరి మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మొలంగూర్ గ్రామంలోని, బీసీ కాలనీలో నివాసముంటున్న తన ఇంట్లో గుర్తుతెలియని, వ్యక్తులు దొంగతనానికి పాల్పడి ఇంట్లో దాచి ఉంచిన అద్దతులం బంగారం కమ్మలు బుట్టాలు, తన బిడ్డవి తనకు చెందిన కాళ్ల పట్టీలు సుమారు 50 తులాల వెండి పట్టీలు, ఇంట్లో దాచి ఉంచిన నగదు తో కలిపి సుమారు రెండు లక్షల రూపాయల వరకు తనకు నష్టం జరిగిందని బోరున విలపిస్తూ బాధితురాలు రాజేశ్వరి తెలిపారు.

## కర్ణవేధన మహోత్సవం.. చిన్నారికి ఆశీర్వాదం

మల్హార్, మార్చి 05 విజన్ ఆంధ్ర : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ మహాసభ జిల్లా యువత ఉపాధ్యక్షుడు ముద్రవేని సురేష్ – మౌనిక దంపతుల కూతురు ఆద్యశ్రీ కర్ణవేధన మహోత్సవం గురువారం జరుగగా ఈ మహోత్సవ కార్యక్రమానికి మండల మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, తాడిచెర్ల వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్ లు హజరై చిన్నారి ఆధ్యశ్రీ ని ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## VVM పాఠశాలలో ఘనంగా ఃజాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

### ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ మోహన్ బాబు

హుజూర్ నగర్,మర్చి 6విజన్ ఆంధ్ర : స్థానిక ఎవీవీ పాఠశాలలో ఃజాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలఃను పురస్కరించుకుని విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీజీపీ, హుజూర్ నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమంద రాజు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ మోహన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోహన్ బాబు మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన నిబంధనలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రాణాలు కాపాడితే ఃరహవీర్ః పురస్కారం:

రోడ్డు ప్రమాదానికి గురైన వారిని సకాలంలో ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడాలని ఎస్ఐ కోరారు. ప్రమాదం జరిగిన వెంటనే 100 లేదా 108 నంబర్లకు సమాచారం అందించి, బాధితులకు అండగా నిలిచిన వారిని ప్రభుత్వం ఃరహవీర్ః బిరుదుతో సత్కరిస్తుందని తెలిపారు. అంతేకాకుండా, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని



కాపాడినందుకు కేంద్ర ప్రభుత్వం తరపున రూ. 25,000 నగదు బహుమతి అందజేస్తారని వెల్లడించారు.

గతంలో లాగా పోలీసులు స్టేషన్ల చుట్టూ తిప్పుతారనే భయం లేదా అపోహలు పడవద్దని, ఆపదలో ఉన్నవారిని కాపాడటం సామాజిక బాధ్యతగా గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల నిమిషం లేటు విధానం తొలగించాలి

బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి ) మార్చ్ 05:- ఇదీ ఈ విద్యా సంవత్సరశీ విద్యార్తులకు వార్షిక పరీక్షల కాలం, నిమిషం లేటు పరీక్ష హల్ కు 1 నిమిషం లేటు వెళ్తే పరీక్ష కు అనుమతించం అనే నిబంధన తొలగించాలని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ అఫ్ యూత్ ఆర్గనైజషన్, దక్షిణ ఆసియా మైత్రి సదస్సు అధ్యక్షులు సత్య గౌడ్, సెక్రెటరీ జనరల్ మరియు నిజామాబాదు జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ సామాజిక సాంకృతిక అధ్యక్షులు బి. ఆర్. నర్సింగ్ రావు రాష్ట్ర ముఖ్య మంత్రికి గురువారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కోరారు.కాళ్లు పట్టుకుంటా సార్, పరీక్ష రాయ నివ్వండి సార్, అని కాళ్లు పట్టు కుంటున్న విద్యార్థిని.చాలా చోట్ల హాల్ టికెట్లు ఇచ్చే దిక్కు లేదు.ఆ దిక్కుమాలిన నిమిషం నిబంధన మాత్రం ఘనంగా, గొప్పగా చెప్పు కునే 'మైండ్ లెస్' విద్యాశాఖ అధి కారులకు జోహార్లు.దీన్ని సమ ర్థించే 'పెద్ద మనుషులకు' మరీ మరీ జోహార్లు. యేళ్ళ తరబడి కోర్టులలో న్యాయం లేటు.నిమిషం లేటైనా పరీక్షకు రానివ్వం అనే నిబంధన అధికారుల అమానుషత్వానికి ప్రతీక.ప్రభుత్వ అజ్ఞానానికి, పరా కాష్ట అహంకారానికి నిదర్శనం.అర్థరహితమైన ఈ నిబంధన కొనసాగడం అహే తుకం.దీనిని తల్లిదండ్రు లు, విద్యార్థిసంఘాలు, విద్యా సంస్థలు కూడా నిర సించాలి.ఒక విద్యార్థి పరీక్షకి పది నిముషాలు లేటుగా వెళితే అతడి టైం అతడే నష్టపోతాడు దానిని "మాల్ ప్రాక్టీస్" కింద, దారుణ నేరం కింద భావించి పరీక్షకి హాజరు కాకుండా ఆపేయడం సిగ్గుచేటు పని.ఒక్క రైలు,ఒక్క బస్సు టైముకి నడవదు.ఒక్క మీటింగ్ కి ఒక్క నాయకుడు చెప్పిన టైముకి రాడు ప్రభుత్వం చెప్పిన ఏ పనీ.ఇచ్చిన ఏ హామీ సకాలంలో అమలు కాదు అంతెం దుకు ఏ రెండు వాచీలు ఒకే టైము చూపించవు.ఇలాంటి పరిస్థితి అడుగడుగునా ఉన్న ఈ దేశంలో విద్యార్థి మాత్రం పరీక్షకి నిమిషం కూడా లేటవకూడదు అనడం దారుణం.యేళ్ళ తర బడి ప్రభుత్వ ఆఫీస్లలో ఫైళ్ళు జాప్యం.తరతరాలుగా ప్రభుత్వ అధికారులు విధులకు రావడం లేటు.కానీ పరీక్షలకు ఒక్క నిమిషం లేటయితే ఆ అవకాశం కోల్పోవడమేనా అన్యాయం కాదా. నిమిషం లేటు అనేది నిర్ణయించేదవరు. వాచ్ నీదా నాదా ప్రిన్సిపాల్ దా వాచ్ మేన్ దా లేక కోలెజ్ వాచ్ దా పై వన్నీ ఒకే టైం చూపిస్తున్నా యా విద్యావిధానమే బాగోలే దని ఆవేదన పడుతుంటే ఈ నిమిషం, అరనిమిషం గోలేంటి బుర్రతక్కువ అధికారులు దయచేసి 1 నిమిషం నిబంధన తొలగించి విద్యార్థులకూ అవ కాశం కల్పించాలి. ప్రతి పౌరహ క్కుల సంఘాలు వారు ప్రభుత్వం స్పందించే వరకు షేర్ చేసి ప్రశ్నించాలని సత్య గౌడ్, నర్సింగ్ రావు విజ్ఞప్తి చేసారు.

## ఘనంగా మండే మెలిగే పండుగ

మంగపేట మార్చి 3 విజన్ ఆంధ్ర : మంగపేట మండలం రాజపేట వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో నాగులమ్మ జాతర మొదటిరోజున మండె మెలిగే పండగ ను ఆదివాసీ పూజారులు వడ్డెలు మంగళవారం తెల్లవారుజామున (తెల్లవారితే బుధవారం) ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించారు. అందులో భాగం గా ఉదయం నాగులమ్మ ఆలయానికి ముందు తోరణ స్తంభాలను నిలిపి, పసుపు కుంకుమలతో అలంకరించిన గడప ను ప్రతిష్టించారు. అనంతరం వేప, మామిడి మండలతో కట్టిన దండను పూజారులు వడ్డెలు మరియు ఆదివాసీ ఉపాధ్యాయ సంఘ నాయకులతో కలిసి తోరణాన్ని కట్టారు. అనంతరం గోదావరి జలాలతో శుద్ధి చేసిన నాగులమ్మ కు చెందిన అడారాలను(కుండలు) పసుపు కుంకుమ తో అలంకరించి ధూపం వేసి పూజలు చేసారు. అనంతరం నాగులమ్మ అమ్మవారికి చెందిన డాలు గుడ్డలకు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వాటిని డోలు వాయిద్యాల నడుమ ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఆడించారు. సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అమ్మవారి గర్భాలయం మధ్యాహ్నం 12:30 గంటలకు మూసి తిరిగి రాత్రి 8:30గంటలకు ఆలయ శుద్ధి అనంతరం తెరిచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం తెల్లవారు ఝామున మండె మెలిగె కార్యక్రమాన్ని ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలతో



నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యంలో పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్ , మూయబోయిన శివ,తుర్స చిన్నబ్బాయి,కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు కొండ చెంచయ్య, మద్దెల అంజయ్య ,జబ్బ రవి,గుండం పురుషోత్తం, చౌలం కృష్ణమూర్తి, కొమరం అశోక్, బొగ్గం సర్వేశం, వాసం సారంగపాణి, గొప్ప సమ్మారావు, మల్లికార్జున రావు, కొమరం. రామనాథం, కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.వఅస



## ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

ఒంటిమిట్ట, మార్చి 5 (విజన్ ఆంధ్ర) ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాల నిర్వహణ పై గురువారం సాయంత్రం ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి ఆలయమునకు చేరుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి,టిటిడి జె ఈ ఓ వీర బ్రహ్మం లకు మేళ తాళాలతో ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు ఘన స్వాగతం స్వాగతం పలికారు అనంతరం శ్రీ కోదండ రామస్వామి వారిని జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన. దర్శనం చేసుకుని పూజలు చేశారుస్వామివారిదర్శనానంతరం వేద పండితుల ఆశీర్వాదంతో తీర్థ ప్రసాదాలను స్వీకరించిన జిల్లా కలెక్టర్, జెసి, రాజంపేట సబ్ కలెక్టర్

## అంగ రంగ వైభవంగా రథోత్సవం

గోవింద నామ స్వరంతో మారు మ్రోగిన లక్ష్మీపాలెం

బద్వేలు, మార్చి 5 (విజన్ ఆంధ్ర) బద్వేలు మండలంలోని లక్ష్మీ పాలెం (అనంతరాజపురం) గ్రామంలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జిల్లా నలుమూలల నుండి. విచ్చేసిన భక్తులు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారిని. దర్శించుకుని అనంతరం గురువారం సాయంత్రం గ్రామంలోని మాడవీధుల్లో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన భక్తుల గోవింద నామ స్మరణ చేస్తూ రథాన్ని అత్యంత వైభవంగా లాగారు ముందుగా నూతన రథానికి సహకరించిన దాతలకు ఆలయ చైర్మన్ చాటకొండు సంజీవ్ కుమార్, మరియు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమానికి బద్వేల్ పట్టణ ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో వారి సిబ్బంది తో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్‌ని సన్మానించిన ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి నరసింహులు



గద్వాల మార్చి 5(విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కు నూతనంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ ని ముదిరాజ్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వాకిటి నరసింహులు ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొండపల్లి రంగన్న, రేకులపల్లి సవారన్న, అమరవాయి రమేష్, తెలుగు బీచుపల్లి, తెలుగోని పల్లి, వీరేశ్, ఉ మిత్యాల గట్టు వెంకటేష్, నడిగడ్డ జర్నలిస్ట్ సేవ సమితి అధ్యక్షుడు టి వీరన్న ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బందుకు సహకరించండి

### సెంట్రల్ డివిజన్ దండకారణ్య కమిటీ దినేష్ పేరు మీదుగా మావోయిస్టు లేఖ విడుదల

చర్ల, మార్చి 5 (విజన్ ఆంధ్ర): గిరిజన రైతుల నుండి భూమిని లాక్కుంటున్న ప్రాజెక్టులకు వ్యతిరేకంగా భాన్సీ–బచేలి–ఎన్ఎండిసి ప్రాంతంలో బంద్‌కు పిలుపునిస్తున్నామంటూ మావోయిస్టు లేఖ విడుదల చేశారు. చతిస్గడ్ అటవీ ప్రాంతంలో జరుగుతున్న మైనింగ్ మరియు పారిశ్రామిక ప్రాజెక్టులు గిరిజనుల భూ కబ్జాలకు మరియు గ్రామాలను ఖాళీ చేస్తున్నట్లుగా ప్రభుత్వం మరియు కంపెనీలు సహజ వనరులను విదేశీ మరియు ప్రైవేట్ కంపెనీలకు బదిలీ చేయడానికి కుట్ర పన్నుతున్నాయని, ఈ ప్రాజెక్టులు స్థానిక ప్రజలకు ప్రయోజనం చేకూర్చడం లేదు, బదులుగా వారి స్థానభ్రంశం మరియు జీవనోపాధి సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయంటూ

ఇక్కడ నివసిస్తున్న గిరిజన మరియు స్థానిక ప్రజలకు అడవులు, భూమి మరియు ఖనిజ వనరులపై ప్రాథమిక హక్కు ఉందని ప్రజా మిలిషియా గెరిల్లా సంస్థ కార్యకలాపాలు పర్యావరణం మరియు గ్రామాల సాంప్రదాయ వ్యవస్థలను కూడా ప్రభావితం చేస్తున్నాయని,కాబట్టి అందరు గ్రామస్తులు, కార్మికులు, యువత మరియు విద్యార్థులు ఈ ప్రాజెక్టులను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేస్తున్నారని, భాన్సీ–బచేలి–కిరండుల్ ప్రాంతంలో ప్రతిపాదిత మైనింగ్ మరియు పారిశ్రామిక విస్తరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఏకం చేయండి అని చివరగా, బంద్ మరియు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందరికీ విజ్ఞప్తి అంటూ సెంట్రల్ డివిజన్ కమిటీ దండకారణ్యం దినేష్ పేరు మీదుగా మావోయిస్టు లేఖ విడుదల చేశారు

# సైబర్ నేరగాళ్ల 'మ్యూల్ అకౌంట్ల'పై పోలీసుల ఉక్కుపాదం

### కరీంనగర్ సీపీ గౌస్ ఆలం.

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 05 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' లో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కమీషన్లకు ఆశపడి తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించిన మ్యూల్ అకౌంట్ దారులను కమిషనరేట్ వ్యాప్తంగా గుర్తించారు. మ్యూల్ అకౌంట్ల గుర్తింపు: కరీంనగర్ లోని నాలుగు ప్రధాన బ్యాంకుల్లో మొత్తం 34 మ్యూల్ ఖాతాలను పోలీసులు గుర్తించారు. ఇప్పటికే 162 వరకు ఎం సి ఆర్ పి పోర్టల్ ద్వారా ఫిర్యాదులు అందినట్లు, ఈ ఖాతాల ద్వారా సైబర్ నేరగాళ్లు దాదాపు 1000కి పైగా అక్రమ లావాదేవీలు జరిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇప్పటివరకు ఈ వ్యవహారంలో 20 కేసులు నమోదు చేయగా, నిందితులపై కొత్త చట్టం సెక్షన్ 112 బిఎన్ ఎస్ ప్రకారం చర్యలు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు ఏజెంట్లు ఆశజూపే స్వల్ప కమీషన్లకు లోంగి, తమ వ్యక్తిగత బ్యాంకు ఖాతా వివరాలు, వాటికి లింక్ అయిన ఫోన్ నంబర్లను అపరిచితులకు అందజేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరగాళ్లు బాధితుల నుండి దోచుకున్న సొమ్మును ఇతరుల ఖాతాల్లోకి (మ్యూల్ అకౌంట్లు) మళ్లించి, ఆపై తమ అవసరాలకు వాడుకుంటున్నారని వివరించారు. "తెలియని వ్యక్తులకు మీ బ్యాంకు ఖాతాలను అద్దెకు ఇవ్వడం లేదా వివరాలు చెప్పడం నేరం. అలా చేసిన వారిని సైబర్ నేరగాళ్లకు సహకరించిన నేరస్థులుగానే పరిగణిస్తామని సీపీ తెలిపారు.

అపరిచితులకు మీ బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు,లేదా ఓటిపి వివరాలు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇవ్వకండి.నెలవారీ కమీషన్లు ఇస్తామంటూ మీ ఖాతాను వినియోగించుకుంటామని వచ్చే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి.మీ ఖాతాలో అనుమానాస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి.బ్యాంకు అధికారుల సమన్వయంతో మ్యూల్ ఖాతాదారుల పూర్తి వివరాలు సేకరిస్తున్నామని, విచారణ వేగవంతం చేసి మిగిలిన నేరస్థులను కూడా త్వరలోనే పట్టుకుంటామని గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలునందు జరిపిన సమీక్షా సమావేశంలో సీపీ స్పష్టం చేశారు.

# రోబోటిక్స్‌లో ప్రతిభ చాటిన శ్రీ సాయి చైతన్య విద్యార్థులు

పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విద్యార్థులు రోబోటిక్ టెక్నాలజీలో తమ ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. కాలానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్న ఈ విద్యాసంస్థ మరోసారి ప్రత్యేకతను చాటుకుంది. పాఠశాల విద్యార్థులు రూపొందించిన రోబోటిక్ నమూనాలను పెద్ద శంకరంపేట మండల ఎం.ఈ.ఓ వేణు శేఖర్ పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని చూసి ఆయన అభినందనలు తెలిపారు. విద్యతో పాటు భవిష్యత్ తరానికి అవసరమైన సైన్స్, టెక్నాలజీపై చిన్న వయసులోనే అవగాహన కల్పించడం గర్వకారణమని పేర్కొన్నారు.రోబోటిక్స్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఇలాంటి ఆధునిక విద్యా విధానాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకుంటారని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా



విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఎం.ఈ.ఓ వేణు శేఖర్, భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.స్కూల్ కరస్పాండెంట్ ఉ స్కూల్ మేనేజింగ్ గంగాధర్ గౌడ్ మరియు భూమేష్ గౌడ్ తో పాటు రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశం.సీతారామారావు దేశ్పాండే సాయి చైతన్య ఉపాధ్యాయులు.మరియు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అర్యవైశ్యసంఘం

నారాయణఖేడ్ మార్చ్ 6 (విజన్ ఆంధ్ర ):– జాతిపిత మహాత్మగాంధీ విగ్రహాలను ధ్వంసం చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు మునిగాల మాణిక్ ప్రభు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోటగిరి సతీష్, పట్టణ అధ్యక్షులు దారం క్రిష్ణమూర్తి, అర్యవైశ్యసంఘం బాద్యులు సత్యనారాయణ, వీరేశలింగం, నగేష్, ఆత్మకూరి రాజు, వాసవిక్లబ్ బాద్యులు సాయి, రమేష్, మహేష్లు గురువారం ఒక ప్రకటనలో కోరారు. మెదక్ జిల్లా కేంద్రంతో పాటు తుప్రాన్ సమీపంలోని తాత పాపన్నపల్లిలో గాంధీ విగ్రహాలను ధ్వంసం చేశారన్నారు. ఈ రెండు విగ్రహాల ధ్వంసం విధానం చూస్తుంటే పథకం ప్రకారమే విగ్రహాలను ధ్వంసం చేస్తున్నట్లు అనుమానం కలుగుతుందన్నారు. అందువల్ల ప్రభుత్వం విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల అధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



మెట్‌పల్లి డివిజన్ రిపోర్టర్, మార్చి 5 ( విజన్ ఆంధ్ర ) : జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ వంటి సామగ్రి ధరలు మరియు వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్, మెట్ పల్లి ఎంపీడీవో, ఎంపివో, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ యూనియన్ బ్యాంక్‌లో గోల్డ్ లోన్‌పై ఫ్రాంకింగ్ చార్జీల అధిక వసూళ్లు?

విజన్ ఆంధ్ర, ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో గోల్డ్ లోన్ కోసం వెళ్లిన ఖాతాదారుల నుంచి ఫ్రాంకింగ్ చార్జీల పేరుతో అధిక వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ?200 ఉండాల్సిన ఫ్రాంకింగ్ ఫీజుకు ?400 వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. అంతేకాకుండా అదనంగా మరో ?200 కూడా తీసుకుంటున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ విధంగా రెట్టింపు వసూళ్లతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ వ్యవహారంలో లక్షల్లో డబ్బు దండుకుంటున్నారని కొందరు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఫ్రాంకింగ్ సేవలను సిద్దిపేట నుంచి తీసుకొచ్చి ముస్తాబాద్ యూనియన్ బ్యాంక్ శాఖలోనే విక్రయాలు చేస్తున్నారన్న విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. అసలు బ్యాంక్ ప్రాంగణంలోనే ఫ్రాంకింగ్ సేవలు అందించవచ్చా లేదా అనే అంశంపై స్పష్టత ఇవ్వకుండా, ప్రశ్నించిన ఖాతాదారులకు సరైన సమాధానం ఇవ్వడం లేదని బాధితులు చెబుతున్నారు. కొంతమంది వినియోగదారులకు "ఎవరికి చెప్పుకుంటావో చెప్పు" అనే విధంగా స్పందిస్తున్నారని కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై సంబంధిత ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# 99 డేస్ ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలి

## - ప్రత్యేక అధికారి బాపు రావు

మల్హార్, మార్చి 05 విజన్ ఆంధ్ర : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పక్కాగ అమలుచేయాలని మండల ప్రత్యేక అధికారి జె బాపు రావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాపు రావు అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. నెల 6 నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, తహసీల్దార్ కె రవి కుమార్, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# 99 డేస్ ప్రణాళిక'ను పక్కాగా అమలు చేయాలి

## - ప్రత్యేక అధికారి బాపు రావు

మల్హార్, మార్చి 05 విజన్ ఆంధ్ర : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పక్కాగ అమలుచేయాలని మండల ప్రత్యేక అధికారి జె బాపు రావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాపు రావు అధ్యక్షతన ఆయా శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. నెల 6 నుంచి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ క్రాంతి కుమార్, తహసీల్దార్ కె రవి కుమార్, ఆయా శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# హామీలకే పరిమితమవుతున్న మినీ స్టేడియం



ముధోల్: :మార్చ్ 05:విజన్ ఆంధ్ర. నిర్మల్ జిల్లా :ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధో ల్ లో మినీ స్టేడియానికి మోక్షం ఎప్పుడు అవుతుందని పలువు రు క్రీడాకారులు ఆరోపిస్తున్నా రు.ఏండ్లు గడుస్తున్న మినీ స్టేడి యానికి అడుగు ముందుకు ప డడం లేదు.పలువురు క్రీడాకా రు లు క్రీడ రంగంలో రాణించ డానికి ఆసక్తి చూపుతున్నప్ప టికీ అనువైన ఆటస్థలం లేకపో వడంతో నిరాశకు గురవుతు న్నారు. మినీ స్టేడియం నిర్మిస్తా మని దశాబ్ద కాలంగా పాలకు లు హామీలు ఇస్తున్న నేటికీ నెర వేరడం లేదు. ఆటస్థలం లేకపో వడం గత్యంతరం లేక పాఠశా ల మైదానాలే దిక్కయిందని క్రీ డాకారులు వాపోతున్నారు. మండల కేంద్రంలో క్రికెట్ టోర్న మెంట్లు నిర్వహించడానికి నిర్వాహకులు ముందుకు వస్తు న్నప్పటికీ సరైన ఆట స్థలం లేక వెనుకంజ వేస్తున్నారు. క్రీడాకా రులను ప్రోత్సహించాలని ఉద్దే శంతో పలువురు మండల, తా లూకా స్థాయిలో క్రికెట్ పోటీల ను ఎంతో కష్టం మీద పాఠశాల మైదానంలోని నిర్వహిస్తున్నా రు.విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉద్దేశం తో పలుమార్లు పాఠశాల సెల వు దినాల్లో క్రీడాలను నిర్వహిం చాల్సిన దుస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు.

....నేటికీ నెరవేరని పాలకుల హామీ

నియోజకవర్గ కేంద్రమైన ముధో ల్ లో మినీ స్టేడియం నిర్మిస్తామ ని ప్రతి ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కుతున్న ప్రజా ప్రతినిధు లు ఆ తర్వాత మర్చిపోతున్నా రు. స్టేడియాన్ని ఎన్నికల నినా దంగా వాడుకుంటారు తప్ప నిర్మించడంలో విఫలమవుతు న్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. మండల కేంద్రంలో జరిగే సమావేశంలో ప్రజా ప్రతినిధు లు మినీ స్టేడియం కోసం కృషి చేస్తామని సమావేశాల్లో చెప్ప డం తప్ప ఆచరణలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని ప లువురు పేర్కొంటున్నారు. దీం తో పాలకులపై స్థానిక క్రీడాకా రులు మండిపడుతున్నారు. మి నీ స్టేడియానికి ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ నిర్మాణం చేపట్టక పోవడంపై క్రీడాకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత త రుణంలో ప్రభుత్వ స్థలాలు కనుమరుగవునేపథ్యంలో ము థోల్ లో స్థలం ఉన్న స్టేడియం కలగానే మిగిలింది. స్థానిక పాఠ శాల పక్కన ప్రభుత్వ స్థలం మి నీ స్టేడియానికి అనువుగా ఉం ది. గతంలో దీన్ని మినీ స్టేడి యానికి ఎంపిక చేసినట్లు అధి కారులు పేర్కొంటున్నారు.



అయినప్పటికీ మినీ స్టేడియం మంజూరు మాత్రం కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామీణ క్రీడాకారుల ను క్రీడ రంగాల్లో రాణించేం దు కు మినీ స్టేడియంలో ఏర్పాటు చేయాలని పలువురు క్రీడాకారు లు కోరుతున్నారు.

....మినీ స్టేడియం లేక ఇబ్బందులు...

మస్తాన్ ( క్రీడాకారుడు)

మినీ స్టేడియం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నాం. ఆటస్థలం లేక ప్రతిరోజు సాధన చేయడానికి ఇబ్బందిగా ఉ ంది.పాలకులు మినీ స్టేడియం నిర్మాణానికి హామీ ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మినీ స్టేడియం నిర్మించాలి.

...క్రీడ పోటీలకు దూరమవుతున్నాం.


యోగేష్ పటేల్ (క్రీడాకారుడు )


మినీ స్టేడియం లేకపోవడంతో క్రీడ పోటీలకు దూరమవుతు న్నాం. అనువైన మినీ స్టేడియం ఉంటే క్రీడాకారు లకు ఎంతో ఉ పయోగకరంగా ఉంటుంది. పాలకులు ఎన్నికల్లో హామీలు ఇస్తున్నారు తప్ప మినీ స్టేడియం ఊసే లేదు. ప్రభుత్వం స్పందించి స్టేడియం మంజూరు చేయాలి

...హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారు

యోగేష్( క్రీడాకారులు)

పాలకులు ఎన్నికల సమయంలో మినీ స్టేడియం నిర్మిస్తామని చెప్పి విస్మరిస్తున్నారు. మినీ స్టేడియం లేక క్రీడల్లో ప్రతిభ కనబరచకపోతున్నాం పాలకులు స్పందించి మినీ స్టేడియం నిర్మించాలి స్టేడియం నిర్మిస్తే జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరుస్తాం.



ESTD : 1999


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

శుక్రవారం, మార్చి 6 - 2026

### జనం మధ్యకు ..

# జిల్లా పాలనా అధికారులు..



-ఆరు జిల్లాల్లో కలెక్టర్ల విస్తృత పర్యటనలు
- సీఎం రేవంత్ ఆదేశాలతో కొత్త బూస్టింగ్
- ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పిటల్స్, విద్యాలయాల సందర్శన
-అక్కడికక్కడే సమస్యలకు పరిష్కారం
- అండగా మేమున్నామంటూ భరోసా

2లో

### పాఠశాల పరిసరాలు..

# పరిశుభ్రంగా ఉండాలి

- వరంగల్ కలెక్టర్ సత్యశారద



3లో

### న్యాయం జరుగుతుందనే..

# నమ్మకాన్ని బాధితుల్లో కల్పించాలి ..

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శన



3లో

# తెలంగాణలో జనం మధ్యకు జిల్లా పాలనాధికారులు

ఆరు జిల్లాల్లో కలెక్టర్ల విస్తృత పర్యటనలు
- సీఎం రేవంత్ ఆదేశాలతో కొత్త బూస్టింగ్
- ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పిటల్స్, విద్యాలయాల సందర్శన
“ అక్కడికక్కడే సమస్యలకు పరిష్కారం
“ అండగా మేమున్నామంటూ భరోసా





**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి05(విజన్ ఆంధ్ర):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థా యిలో పాలనను పరుగులెత్తించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరుగురు కలెక్టర్లు ముమ్మరంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. కలెక్టర్లు ఏసీ గదులకే పరిమితం కాకుండా నెలకు కనీసం పది రోజులైనా ఫీల్డ్ విజిట్ చేసి ప్రజల సమ స్యలను నేరుగా తెలుసుకోవాలని ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుతో ఆరు జిల్లాల కలెక్టర్లు కదిలారు. దీనిలో భాగంగానే గురువారం భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, ములుగు కలెక్టర్ దివాకర టీఎస్, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మహబూబాబాద్ కలెక్టర్ స్నేహ శబరీష్ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యవస్థలోని లోపాలను సరిదిద్దుతూ ప్రజలకు భరోసా కల్పించారు.

## - విద్యార్థుల్లో భరోసా నింపిన కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జంగేడులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యాన్ని సందర్శించారు. పదో తరగతి పరీక్షలకు కేవలం 9 రోజులే సమయం ఉన్నందున, విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని పోగొట్టి ఆత్మవిశ్వాసం నింపారు. ప్రతి విద్యార్థి టాపరేనని, ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి నగదు ప్రోత్సాహకం ప్రకటిస్తా మని హామీ ఇచ్చారు. పాఠశాలలోని వసతులు, భోజనశాల, నిత్యావసరాల నిల్వలను పరిశీలించ డంతో పాటు, ప్రహరీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## -వైద్య సేవలపై కలెక్టర్ దివాకర ఆరా

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని స్పష్టం చేస్తూ, విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డు, ల్యా బొరేటరీ, వృద్ధాప్య వార్డులను స్వయంగా పరిశీలిం చి, రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ప్రతిరోజూ వచ్చే ఇన్ పేషెంట్ల వివరాలు, డాక్టర్ల హాజరును పర్యవేక్షిస్తూ వైద్య వ్యవస్థను బలోపేతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## -రెవెన్యూ సేవలపై కలెక్టర్ బాజ్ పాయ్ తనిఖీ

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ఐనవోలు మండలంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ కార్యాల యాలకు వచ్చే ప్రజల దరఖాస్తులను, ముఖ్యంగా భూ భారతి మరియు సాదా బైనామా కేసులను ఏమాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రికార్డు రూములను పరిశీలించి, ప్రభుత్వ సేవల్లో పారదర్శకత ఉండాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పథకం పనులపై సమీక్ష చేస్తూ, క్షేత్రస్థాయిలో

## సిబ్బంది పనితీరు మెరుగుపడాలని సూచించారు. పరిశుభ్రతపై కలెక్టర్ సత్యశారద ఆగ్రహం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఖిలా వరంగల్ మండలంలోని కమర్పల్లి ప్రాథమిక పాఠ శాలను తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం అపరి శుభ్రంగా ఉండటంపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతా వరణం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను రుచి చూసి పరిశీలించడంతో పాటు, అంగన్వాడీ కేంద్రాల్లోని పోషకాహార నిల్వలను, వాటి గడువు తేదీలను తనిఖీ చేసి చిన్నారుల ఆరోగ్యం విషయంలో రాజీ పడకూడదని ఆదేశిం చారు.

## -ప్రాథమిక వైద్యంపై కలెక్టర్ సందీప్ సూచనలు

జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లింగాల ఘనపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిం చారు. నిరుపేదలకు అందుతున్న వైద్య సేవలపై ఓపి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ముఖ్యంగా గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, వారికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని మెడికల్ అధికారులకు ఆదేశాలి చ్చారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

## -విద్యార్థుల భవిష్యత్తుపై కలెక్టర్ స్నేహ శ్రద్ధ

మహబూబాబాద్ కలెక్టర్ స్నేహ శబరీష్ బయ్యారం మండలంలోని ఇస్లాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని 19 ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులుప్రాక్టికల్స్ ద్వారా బోధన అందించాలని అధి కారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డైట్ మెనూ ప్రకారం నాణ్య మైన ఆహారం అందించాలని సూచించారు. ఉపా ధ్యాయులు సమయపాలన పాటించి వంద శాతం ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు.







# పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**కమార్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను**
**ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**






**వరంగల్ జిల్లా/ఖిలా వరంగల్ మార్చి05(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ మండలంలోని కమర్పల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులు, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్, వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు అనుకూలమైన పరిశుభ్రమైన వాతావరణం కల్పించాల్సిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. వంటగది పరిస్థితులు, వండిన ఆహారం, నిల్వ ఉంచిన సరుకులను పరిశీలించి విద్యార్థులకు పోషకాహారం నాణ్యతగా అందేలా చూడాలని సూచించారు. ఇదే పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తున్న పోషకాహార పదార్థాలు, వాటి నిల్వ విధానం మరియు గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు ఎల్లప్పుడూ తాజా మరియు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. పిల్లల ఆరోగ్యం, విద్య పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమా, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి





### పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శన

వరంగల్ జిల్లా ప్రతినిధి. మార్చి 05(విజన్ ఆంధ్ర) : పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ధర్మసాగర్ ఇన్స్ స్పెక్టర్ శ్రీధర్ రావు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ఆయా గ్రామాల్లోకి ప్రజల జీవన శైలి, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా జరిగే నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు, బీట్లు, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణ పై స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ ను అడిగి తెలు సుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్ కు సంబంధించి రికార్డులను సీపీ పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ ఫిర్యాదులపై స్టేషన్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వంతో వ్యవహరించకుండా విధులు నిర్వహించాలని, ముఖ్యంగా పారదర్శకంగా విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలియజేసారు. పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తో పాటు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులుగా గరుగు రాజు..

**పర్వతగిరి, మార్చి 5 ( విజన్ ఆంధ్ర ):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గరుగు రాజు, మీడియా ఇన్చార్జిగా కత్తుల శ్రీనును నియమిస్తూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్, జిల్లా అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం, తెలంగాణ పునర్నిర్మాణం కోసం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బుద్దా నాగరాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై సమీక్ష



**వరంగల్ మార్చి05(విజన్ ఆంధ్ర):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం వరంగల్ కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్‌లో ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించనున్న సమావేశానికి అధికారులు సమగ్రంగా సిద్ధం కావాలని ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న ప్రజా పాలన కార్యక్రమాలు, ప్రగతి ప్రణాళికలపై స్పష్టమైన సమాచారం సేకరించి నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలపై 99 రోజుల ప్రగతిని సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన వివరాలను ఖచ్చితంగా సేకరించి సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డీఆర్వో విజయలక్ష్మి, జెడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, అలాగే సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి



**వరంగల్ మార్చి05(విజన్ ఆంధ్ర) :** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని వారి నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## భూసేకరణ హద్దులను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



**వరంగల్ జిల్లా ప్రతినిధి.మార్చి05(విజన్ ఆంధ్ర) :** మామునూరు విమానాశ్రయం అభివృద్ధి పనుల నేపథ్యంలో కొత్తగా భూసేకరణ చేసి హద్దులు నిర్ణయించిన ప్రాంతాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి మామునూరు విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ ప్రాంతంలో పర్యటించిన కలెక్టర్, కొత్తగా సేకరించిన భూముల సర్వే నంబర్లు మరియు నిర్ణయించిన హద్దులను పరిశీలించారు. భూహద్దుల నిర్ధారణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవో సుమ, ల్యాండ్ సర్వే ఏడీ శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ ఈ రాం ప్రసాద్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి రాజేందర్, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ విద్యార్థికి పదో తరగతి కీలకం



ఎంఈవో నరసింహ చార్యులు




### ఘనంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**సంగెం మార్చి 5 విజన్ ఆంధ్ర :** పదేళ్ల పాఠశాల ప్రయాణం.. వెలకట్టలేని స్నేహాలు.. ఇవన్నీ ఒక ఎత్తైతే, ఇప్పుడు ఆ గడప దాటి వెళ్తున్నామన్న బాధ మరో ఎత్తు, మండలంలోని గవిచర్ల గ్రామ పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది. 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుక గానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది. పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతిక్షణం విద్యార్థుల కళ్ళముందు కదలాడాయి. తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్ళు చెమర్చాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ నరసింహా చార్యులు హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో అత్యంత కీలకమైన మలుపు పదవ తరగతితోనే ప్రారంభం అవుతుందని అన్నారు. ఏ వ్యక్తి అయినా జీవితంలో ఉన్నత స్థాయి చేరుకోవాలంటే పదవ తరగతి కీలకమని అన్నారు. విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, గురువులకు, ఊరికి మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో మొబైల్, సోషల్ మీడియా వాడొద్దని ఇచ్చిన సమయంలో పరీక్షలు పూర్తిగా రాయడం ప్రాక్టీస్ చేసుకోవాలని పరీక్ష కేంద్రానికి గంట ముందు చేరుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పదో తరగతి విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందిస్తూ, వారు భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అనుభవాలను, ఉపాధ్యాయుల కృషిని, స్నేహితులతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకుంటూ బౌద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఎంఈఓ బాలికల హాస్టల్ ను తనిఖీ చేశారు. హాస్టల్లో ఉన్న వంటగదిని, వంట సరుకులు, స్టోర్ రూమును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంట సరుకుల నాణ్యతను, విద్యార్థులు భోజనం చేసే ఆలును పరిశీలించరు. హాస్టల్ గదులు చుట్టూ ఉన్న పరిసరాలను కూడా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి దివంగత జడ సతీష్ ఘన నివాళి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వర్ధన్నపేట, మార్చి 5 ( విజన్ ఆంధ్ర ):** వర్ధన్నపేట మండలం లో బీజేపీ వరంగల్ జిల్లా మాజీ కార్యదర్శి కట్రియాల గ్రామానికి చెందిన నాయకులు కీ. శే.జడ సతీష్ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో గురువారం వారి ఇంటికి బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ వెళ్లి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారు లేని లోటును వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అలాగే బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన సతీష్ లేని లోటు తీర్చలేనిదని, వారి కుటుంబానికి ఎల్లవేళలా బిజెపి అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్నిచ్చారు. వారితో పాటు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయబారపు



కుమారస్వామి, జిల్లా మీడియా కన్వీనర్ అంకాల జనార్దన్, బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, కట్రియాల గ్రామ సర్పంచ్ సుల్తాన్ రాజు, శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బీజేపీ నాయకులు అడప రాజు గార్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగులో డ్రోన్లను వినియోగించుకోవాలి

### - కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

### - పంటల సాగుకు ఉపయోగపడే డ్రోన్ల పంపిణీని ప్రారంభించిన కలెక్టర్

**వర్ధన్నపేట /ఐనవోలు మార్చి 05 (విజన్ ఆంధ్ర ) :** పంటల సాగులో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని, ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు.

పంటల సాగులో డ్రోన్లు ఉపయోగపడతాయని, వాటిని రైతులు వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సూచించారు.

గురువారం రోజున హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో నాబార్డ్ పథకం కింద వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రైతు సేవా సహకార సొసైటీ (నందనం)కు డ్రోన్లను కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు.

ఈ సందర్భంగా రైతు సేవా సహకార సొసైటీ( నందనం), పిఎసిఎస్ నర్సంపేట, పిఎసిఎస్ నెల్లికుదురు లకు అందించే మూడు డ్రోన్లకు సంబంధించిన వివరాలను వ్యోమిక్ డ్రోన్స్ సంస్థ ప్రతినిధులు హనుమ, జగదీష్ జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. ఒక డ్రోన్ ఎన్ని ఎకరాలలో స్ప్రే చేయగలదు, రైతులకు ఎలా ఉపయోగపడుతుంది, డ్రోన్ పైలెట్లకు శిక్షణ ఇచ్చారా అని తదితర వివరాలను కలెక్టర్ అడిగారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డ్రోన్ల ద్వారా ఎరువులు, పురుగుమందులు సమర్థవంతంగా పిచికారీ చేయడంతో పాటు సమయం, ఖర్చు తగ్గుతాయని రైతులు ఈ



సాంకేతికతను విస్తృతంగా వినియోగించు కోవాలని తెలిపారు. డ్రోన్లను వినియోగించుకొని పంటల ఉత్పత్తిని సాధించాలన్నారు.

అదేవిధంగా రైతు సేవా సహకార సొసైటీ ( నందనం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూరల్ మార్ట్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. మార్ట్ లో విక్రయానికి సిద్ధంగా ఉన్న వివిధ రకాల వస్తువులను కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ రూరల్ మార్ట్ నిర్వహణ చాలా బాగుందని, ఇలాగే కొనసాగించాలని అన్నారు. రూరల్ మార్ట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేంగ్ రవీందర్ రావు, నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి చంద్రశేఖర్, వరంగల్ అధికారి చైతన్య, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిసిఓలు సంజీవరెడ్డి, నీరజ, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఏడిఏ ఆదిరెడ్డి, సహకార శాఖ ఏరియా అధికారి జగన్మోహన్ రావు, సర్పంచులు రఘు వంశీ, రాజు, తదితరులతో పాటు రైతులు పాల్గొన్నారు.

# పందుల దొంగలు అరెస్ట్

**సంగెం మార్చ్ 5 విజన్ ఆంధ్ర :** మండల కేంద్రంలో పందుల షెడ్డు నుంచి 25 పందులను దొంగతనం చేసిన ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ రాజగోపాల్, ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. గురువారం పోలీసులు వివరాలు వెల్లడించారు. మండల కేంద్రంలోని రాయపురం కొమురయ్య షెడ్డు వేసుకుని 30 పందులను పెంచుకుంటున్నాడు. అందులో 25 పందులను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో చింతలపల్లి రైల్వే గేట్ వద్ద అనుమానస్పదంగా వెళ్తున్న టాటా ఇంట్రా వాహనం వాహనంలో పందులను భద్రాది కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రాంతానికి తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితులను విచారించగా మణుగూరు ప్రాంతంలో అమ్మాలని యోచించారు. ఇటీవల పోలీసుల గస్తీ ఎక్కువగా ఉండడంతో కొంతకాలం వాహనంతో పాటు



పందులను టెక్స్టైల్ సమీపంలో దాచిపెట్టారు. వాటిని తరలిస్తుండగా పోలీసులు ఆపి తనిఖీ చేయగా అందులో పందులు, ఆరుగురు వ్యక్తులు కనిపించారు. వారిని విచారించగా మండల కేంద్రానికి చెందిన రాయపురం కొమురయ్య పందుల షెడ్డు నుంచి పందులను దొంగతనం చేసినట్లు అంగీకరించారు. కుటుంబ ఆస్తి వివాదం నేపథ్యంలో ప్రధాన నిందితుడు కుంటపల్లి గ్రామానికి చెందిన రాయపురం రాజు తండ్రి సమ్మయ్య 45, రాయపురం రంజిత్ తండ్రి సాంబమూర్తి 29 సంగెం, పులిచేరు విజయ్ కుమార్ తండ్రి నాగయ్య 27 సంగెం, రాయపురం ఉప్పలయ్య తండ్రి కొమురయ్య 50 సంగెం, రాయపురం సాంబరాజు తండ్రి కుమారస్వామి 22 సంగెం, పెనుగొండ భార్గవ్ తండ్రి నాగేశ్వరరావు 28 పందుల వ్యాపారి నివాసం తీరం మాల పాలకేంద్రం, మణుగూరు, భద్రాది కొత్తగూడెం జిల్లా తన బంధువులతో కలిసి తన బాబాయి రాయపురం కొమురయ్య కు చెందిన పందులను దొంగతనం చేయాలని కుట్ర పన్నారు. నిందితుల నుంచి లక్ష విలువగల 25 పందులను స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### బాజ్ పాయ్ కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్



**వరంగల్ మార్చి05(విజన్ ఆంధ్ర) :** నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని హన్మకొండ జిల్లా కలెక్టర్/బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించా రు. గురువారం హన్మకొండ పరిధి లో శానిటేష న్ తనిఖీలతో పాటు పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనుల కు బిల్లుల చెల్లింపు కోసం ప్రత్యక్షం గా కొలతలు వేసి పరిశీలించి సమర్థవంతం గా చేప ట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా 6 వ డివిజన్ లోని బొక్కల గడ్డలో రోడ్లు, డ్రైన్ పనులను, 4వ డివిజన్ లో జ్యోతిరావు పూలేనగర్లో రోడ్లు, డ్రైన్ పనులను, 29 వ డివిజన్ లోని రామన్నపేట లో రోడ్డు నిర్మాణ పనులు, 30 వ డివిజన్ లోని జూ పార్క్ లో నిర్మాణం కొనసాగుతున్న స్ట్రాం వాటర్ డ్రైన్ పనులతో పాటు పద్మాక్షి రోడ్ లో ఆర్ 1 కు చెందిన రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతను పరిశీలించారు. అభివృద్ధి పనులను పరిశీలించే క్రమం లో చెత్త కుప్పలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్ ఏ సమయంలో చెత్త కుప్పలను తీస్తున్నారని అడిగి తెలుసుకొని ఎప్పటికపుడు తొలగించాలన్నారు. స్వచ్ఛ ఆటోలు ప్రతి గృహం నుండి తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని, నిర్దేశిత ప్రణాళిక ప్రకారం డ్రైన్ ల క్లీనింగ్ జరగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఏంహెచి డా. రాజేష్, ఈఈ రవి కుమార్, డీఈలు రాజ్ కుమార్, రాగి శ్రీకాంత్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ మాజీ చైర్మన్ కుటుంబానికి బొంపెల్లి పరామర్శ

**వరంగల్ మార్చి05(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంపరిధిలో చౌటపల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ చైర్మన్ మట్టపల్లి దేవేందర్ రావు తల్లి మట్టపల్లి ఉపేంద్రమ్మ అనారోగ్యంతో మరణించగా అంతిమయాత్రలో పాల్గొని వారి కుమారులు దేవేందర్ రావు, అశోక్ రావు, వాసుదేవరావు లను పరామర్శించిన లికిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు ఈ కార్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

## కలెక్టర్ సత్య శారద

### మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళాలో కలెక్టర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి05(విజన్ ఆంధ్ర) :**మారుతున్న వాతావరణ పరిస్థితులు మరియు వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ ఆధునిక వ్యవసాయాన్ని చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.

గురువారం పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని మామునూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఁ హెడ్ డాక్టర్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అధిక సాంద్రత పత్తి సాగు పై కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కిసాన్ మేళా సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ వ్యవసాయ స్టాళ్లను కలెక్టర్ ప్రారంభించి పరిశీలించారు. రైతులకు అందుబాటులో ఉన్న ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ విధానాలు, యంత్రాల వినియోగం, పంట రక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను ఆసక్తిగా సందర్శించి రైతులతో ముచ్చటించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా 2023--2025 మధ్య నిర్వహించిన అధిక సాంద్రత పత్తి సాగు కార్యక్రమాలు, ప్రదర్శనలు, రైతు శిక్షణలు మరియు ఫలితాలను ప్రతిబింబించే రెండు సంవత్సరాల కార్యకలాపాల సీడీని జిల్లా



కలెక్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న శిక్షణలు, శాస్త్రీయ సూచనలు మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంట మార్పిడి పద్ధతులను అమలు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్ మాట్లాడుతూ అధిక సాంద్రత పత్తి పద్ధతిని రైతులు అవలంబించడం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. ఈ పద్ధతితో గులాబీ రంగు పురుగు




ప్రభావాన్ని కొంతవరకు తగ్గించుకోవచ్చని, కూలీల వ్యయం కూడా గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతిపై రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో పి.వి. నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ కిషన్ కుమార్, వరంగల్ జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ అనురాధ, జాతీయ ఆహార భద్రత మిషన్ కన్సల్టెంట్లు సారంగం, సారంగపాణి, హనుమకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ నిర్మలతో పాటు కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ రాజు, డాక్టర్ సాయికిరణ్, యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష, సాయి చంద్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయం పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు ఆధునిక పద్ధతులను ప్రోత్సహించే వేదికగా నిలిచింది.


# గోరుగుట్ట తండాలో బెల్ట్ షాపులలో మద్యం అమ్మకాలపై పూర్తి నిషేధం

## సర్పంచ్ విజయలక్ష్మి- భాస్కర్ నాయక్

**పర్వతగిరి,మార్చి 5 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం మన గోరుగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిధిలో గల జగ్గుతండా ప్రజలకి గ్రామ ప్రజలకు, తల్లులకు, సోదర సోదరీమణులకు మరియు ముఖ్యంగా యువతకు నమస్కారం మన పంచాయతీ పాలకవర్గం కొన్ని కఠినమైన మనందరి మేలు కోరి మన పిల్లల భవిష్యత్తు కోసం, మన ఆడబిడ్డల భద్రత కోసం - గ్రామ అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలను గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నానని సర్పంచ్ విజయలక్ష్మి- భాస్కర్ నాయక్ పత్రిక ప్రకటనలో తెలిపారు

**మద్యం అమ్మకాలపై పూర్తి నిషేధం:**

గ్రామంలో అనధికారికంగా జరుగుతున్న మద్యం అమ్మకాల (బెల్ట్ షాపులు) వల్ల యువత దారి తప్పుతోంది. సంపాదించిన డబ్బు అంతా మద్యానికే ఖర్చు చేస్తూ ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయి. అందుకే, నేటి నుండి మన గ్రామంలో ఎటువంటి మద్యం అమ్మకాలు జరగడానికి వీల్లేదు అని మన గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా తీర్మానించిందని తెలిపారు. అలాగే మన విధులు రోడ్లు మన ఇంట్లోని గదులు వంటిది కానీ కొందరు రోడ్ల



పక్కన బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి ఆ సీసాలను అక్కడే పగలగొట్టడం లేదా పడేయడం చేస్తున్నారు దీని వల్ల బాటసారులకు ముఖ్యంగా పశువులకు మరియు రైతులకు తీవ్ర గాయాలు అవుతున్నాయి కావున పాలకవర్గం పంచాయతీ తీర్మానాన్ని వెల్లడించడం జరిగిందని,

ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయిస్తే వారికి భారీగా జరిమానా (రూ. 50,000 నుండి 1 లక్ష వరకు - గ్రామ తీర్మానాన్ని బట్టి) విధించబడుతుంది. అఈ నిర్ణయం ఎవరినో ఇబ్బంది పెట్టడానికి తీసుకున్నది కాదు. మన పిల్లల భవిష్యత్తు కోసం, మన ఆడబిడ్డల భద్రత కోసం మరియు గ్రామ అభివృద్ధి కోసం తీసుకున్నది. ప్రతి ఒక్కరూ ఈ తీర్మానానికి సహకరించి మన ఊరిని “స్వచ్ఛమైన మరియు మద్యపాన రహిత గ్రామంగా” మార్చాలని గొరుగుట తండా సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ నాయక్ ఆర్డర్ జారీ చేయడం జరిగిందని తెలిపారు.

# గుగులోత్ తండాలో ఇందిరమ్మ గృహప్రవేశాలు

## పలువురు కాంగ్రెస్ నేతల హాజరు

**పర్వతగిరి,మార్చి 5 ( విజన్ ఆంధ్ర ):** పర్వతగిరి మండలం గుగులోత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో చందు నాయక్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో




ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు అధేశాల మెరకు స్థానిక సర్పంచులు నాయకులతో కలిసి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో కొమ్మాల జాతర విజయవంతం

## గీసుగొండ తహసీల్దార్ ఎండి రియాజుద్దీన్..

**వరంగల్ /గీసుగొండ మార్చ05(విజన్ ఆంధ్ర) :** అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొమ్మాల జాతర విజయవంతం అయిందని తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్ పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభ బండ్ల ర్యాలీ,



భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నిర్వహణపై ముందస్తు ప్రణాళికతో అధికారులు బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. జిల్లా కలెక్టర్, వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మార్గదర్శకత్వంలో పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. రాజకీయంగా సున్నితంగా భావించే గీసుగొండలో కూడా ఎలాంటి గొడవలు,అల్లర్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. డీసీపీ వరంగల్ రూరల్ అంకిత్ కుమార్,ఆర్డీఓ సుమ, మామునూర్ ఏసీపీ వెంకటేష్, సీఐ విశ్వేశ్వర్, ఎంపీడీఓ కృష్ణవేణి పర్యవేక్షణలో భద్రతా, పరిపాలనా ఏర్పాట్లు సమర్థవంతంగా జరిగాయని తెలిపారు. వరంగల్--నర్సంపేట్ ప్రధాన రహదారిపై వాహనాలను దారి మళ్లించే చర్యలు తీసుకోవడంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తలేదు. ముందుగానే మీడియా ద్వారా ప్రజలకు సమాచారం ఇవ్వడం వల్ల భక్తులకు,ప్రభ బండ్లకు ఎలాంటి ఆటంకాలు కలగలేదని అన్నారు. జాతర నిర్వహణలో స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు సహకారం అందించారు. ప్రభ బండ్ల ర్యాలీ ప్రశాంతంగా జరిగేలా తీసుకున్న చర్యలకు నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్,రెవెన్యూ శాఖలతో పాటు పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ,ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఫైర్,ఆర్టీసీ, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసి తమ వంతు సేవలు అందించారని తహసిల్దార్ అన్నారు.